



Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 121 | మంగళవారం 7 అక్టోబర్ 2025 | పేజీలు : 08 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


## మీరూ సిందూర్ వీరుల్లాంటివారే

- దేశాన్ని శుభ్రపరుస్తున్న దేశభక్తులు మీరు
- స్వచ్ఛ విజేతలకు పాదాభివందనాలు: సీఎం చంద్రబాబు
- స్వచ్ఛాంధ్ర సాకారంతోనే స్వర్ణాంధ్ర సాధ్యం
- ఇక ఏటా స్వచ్ఛ అవార్డులు
- సంజీవని ద్వారా కుటుంబానికి కోటి బీమా
- పరిశుభ్రత అందరి బాధ్యత.. అవార్డుల ప్రదానోత్సవంలో సీఎం చంద్రబాబు వెల్లడి




**అమరావతి-సూర్య వాస్తవం, అక్టోబరు 6:** స్వచ్ఛాంధ్ర అవార్డులకు ఎంపికైన విజేతలంతా ఆపరేషన్ సింధూర్ వీరుల్లా కనిపిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. దేశాన్ని శుభ్రపరుస్తున్న పారిశుధ్య కార్మికులంతా దేశభక్తులేనని స్పష్టం చేశారు. స్వచ్ఛాంధ్ర సాధ్యం కాకుండా స్వర్ణాంధ్ర సాధన వీలు కాదని వ్యాఖ్యానించారు. సోమవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన స్వచ్ఛాంధ్ర అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన పాల్గొన్నారు. జై స్వచ్ఛ సేవక్....అంటూ నినదిస్తూ.. సభలోని వారందరితో జై కొట్టించారు. "ఆపరేషన్ సిందూర్ పేరుతో సైనికవీరులు ఉగ్రవాదులను ఏరివేశారు. ఆరోగ్యాన్ని పణం పెట్టి పనిచేసే పారిశుధ్య కార్మికులు కూడా అలాంటి వీరులే. స్వచ్ఛ కార్మికులందరికీ ఈ వేదికనుంచి పాదాభివందనం చేస్తున్నాను. మహాత్ముడు స్వచ్ఛతను దైవత్వంతో పోల్చారు. మన ప్రాంతాలు, పరిసరాలు ఇంత స్వచ్ఛంగా ఉన్నాయంటే అందుకు పారిశుధ్య కార్మికులే కారణం. వారు లేకపోతే స్వచ్ఛ ఉద్యమమే లేదు. సూర్యుడు ప్రతిరోజు కాస్త అటు ఇటుగా అయినా ఉదయిస్తాడేమోగానీ, తెల్లవారుజాము 4 గంటలకల్లా వీరు పని మొదలుపెడతారు. వారి రుణం తీర్చుకోలేం" అని చంద్రబాబు పేర్కొన్నారు. ఇక ఏటా స్వచ్ఛ అవార్డులను ప్రదానం చేస్తామని తెలిపారు. మన స్వచ్ఛ సంకల్పానికి మెచ్చి కేంద్రప్రభుత్వం రాష్ట్రానికి స్వచ్ఛ సర్వేక్షణ అవార్డులు ఇస్తోందని, ఈ ఏడాది ఏపీకి 5 అవార్డులు దక్కాయన్నారు.

- మిగతా 2లో..

## ఎవరెస్ట్‌పై మంచు తుఫాను బీభత్సం..



**న్యూ ఢిల్లీ- సూర్య వాస్తవం, అక్టోబర్ 6**
ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన పర్వతం ఎవరెస్ట్ పై మంచు తుఫాను బీభత్సం సృష్టించింది. సుమారు 1,000 మంది పర్వతారోహకులు వేల అడుగుల ఎత్తులో ఈ తుఫానులో చిక్కుకుపోయారు. రంగంలోకి దిగిన రెస్క్యూ టీమ్స్ సహాయక చర్యలు చేపడుతున్నాయి. టిబెట్‌లో ఎవరెస్ట్ పర్వతం తూర్పువాలు వైపు రెండు రోజుల క్రితం నుంచి విపరీతంగా మంచు పడుతోంది. అది ఆదివారం నాటికి తుఫానుగా మారిపోయింది.

- మిగతా 2లో..

## వ్యూహం లేని ప్రచారం..

**విజయవాడ- సూర్యవాస్తవం, అక్టోబరు 6:** వైసీపీ సోషల్ మీడియా విభాగం ప్రస్తుతం తగిన వ్యూహం లేకుండా ముందుకెళ్తోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆత్రుతతో, సరైన ఆలోచన లేకుండా వ్యవహరిస్తున్న కొందరు సోషల్ మీడియా కార్యకర్తల చర్యలు పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్ఠకు భంగం కలిగిస్తున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. నేటి రాజకీయాల్లో సోషల్ మీడియా ఒక శక్తివంతమైన ఆయుధంగా మారిన నేపథ్యంలో వైసీపీ దానిని సమర్థంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.వైసీపీ ఆవిర్భావం నుంచే సోషల్ మీడియాపై ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. 2014 నుండి 2019 వరకు పార్టీ సోషల్ మీడియా సైనికులు ఆన్‌లైన్ వేదికలపై తీవ్రమైన ప్రచారం చేశారు. అప్పటి ప్రభుత్వం చేసిన తప్పులను వెలికి తీసి, ప్రజల్లో పార్టీకి విశ్వాసం పెంచే దిశగా కృషి చేశారు.

- మిగతా 2లో..

## జనంలోకి జనసేన



**విజయవాడ- సూర్య వాస్తవం, అక్టోబరు 6:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అధికార కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్నజనసేన పార్టీ, సంస్థాగత బలోపేతంపై పూర్తిస్థాయిలో దృష్టి సారించింది. పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ దిశగా పటిష్టమైన కార్యాచరణను రూపొందించారు. కేవలం ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండటమే కాకుండా, పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడానికి, రాబోయే ఐదేళ్లలో ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంచడానికి త్రిశూల వ్యూహం అమలు చేయాలని ఆయన తన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.


- మిగతా 2లో..

## బీసీ రిజర్వేషన్లపై పిటిషన్ కొట్టేసిన సుప్రీంకోర్టు!




**హైదరాబాద్-సూర్య వాస్తవం, అక్టోబర్ 6:** తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల జీవోను సవాల్ చేస్తూ దాఖలైనా పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. హైకోర్టులో విచారణలో ఉంటే సుప్రీంకోర్టులో ఎందుకు పిటిషన్ వేయాల్సి వచ్చిందని ధర్మాసనం పిటిషనర్లను ప్రశ్నించింది. గత విచారణలో హైకోర్టు స్టే ఇవ్వలేదని అందుకే సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారని వారు తెలిపారు. అయితే స్టే రాకపోతే పిటిషన్ వేస్తారా, హైకోర్టులో విచారణలో ఉన్న అంశంపై తాము ఎలా విచారణ జరుపుతామని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. పిటిన్ ను కొట్టి వేసింది.రిజర్వేషన్లను పెంచుతూ జీవో ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వం.. వెంటనే స్థానిక ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ జారీ చేసింది. అందులో రిజర్వేషన్లను బీసీలకు 42 శాతం కేటాయించారు. ఈ కేటాయింపు వల్ల సుప్రీంకోర్టు నిర్దేశించిన యాభై శాతం రిజర్వేషన్ల పరిమితి దాటిపోతోందని హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలయింది. విచారణ జరిపిన హైకోర్టు తదుపరి విచారణను ఎనిమిదో తేదీకి వాయిదా వేసింది. అప్పటికి షెడ్యూల్ విడుదల కాలేదు. అందుకే ఎలాంటి స్టే ఇవ్వలేదు.ఈ కారణం చెప్పి పిటిషనర్లు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఇప్పుడు ఎనిమిదోతేదీన హైకోర్టులో జరగబోయే విచారణే కీలకం. ఆ రోజున కోర్టు తీసుకునే నిర్ణయాన్ని బట్టి తొమ్మిదో తేదీ నుంచి నామినేషన్లు స్వీకరిస్తారా లేదా అన్నది తేలే అవకాశం ఉంది.

## నేడు స్వగ్రామానికి ముఖ్యమంత్రి



**తిరుపతి-సూర్య వాస్తవం, అక్టోబరు 6:** ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం స్వగ్రామమైన తిరుపతిజిల్లా చంద్రగిరి మండలం నారావారిపల్లెకు రానున్నారు. గతేడాది ఆయన సోదరుడు నారా రామ్మూర్తినాయుడు అనారోగ్యంతో మృతి చెందిన సంగతి తెలిసిందే. ఆయన సంవత్సరీకం సందర్భంగా స్వగ్రామంలో జరిగే కార్యక్రమానికి బాబు హాజరుకానున్నారు. కాగా, మంత్రి లోకేశ్ సహా చంద్రబాబు కుటుంబసభ్యులు సోమవారం రాత్రికే నారావారిపల్లి చేరుకున్నారు.

## రియల్ రంగానికి బూమ్..



**విశాఖపట్టణం-సూర్య వాస్తవం, అక్టోబరు 6:** ఆంధ్రప్రదేశ్‌లో రియల్ ఎస్టేట్ రంగం తిరిగి గాడిలో పడటానికి ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తోంది. భవన నిర్మాణ , లేఅవుట్ ఆమోదాల సరళీకరణ, సింగిల్ విండో క్లియరెన్స్ వ్యవస్థ, అమరావతి అభివృద్ధికి స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటు, భూ వివాదాల తగ్గింపు వంటి అనేక చర్యలు తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ఏపీ భవన నియమాలు-2017 , ఏపీ భూమి అభివృద్ధి నియమాలు-2017లో మార్పులు తీసుకుని, రియల్ ఎస్టేట్ రంగాన్ని బలోపేతం చేసింది. లేఅవుట్‌లలో కనీస రోడ్డు వెడల్పును 12 మీటర్ల నుంచి 9 మీటర్లకు తగ్గించారు. గేటెడ్ కమ్యూనిటీలకు , హై-రైజ్ భవనాలకు ఆమోదాలు సరళీకరించారు. 30 మీటర్లకు పైబడిన భవనాలకు మాత్రమే పర్యావరణ డెక్ అనుమతులు అవసరం, ఐదు అంతస్తులకు దిగువ భవనాలకు ఆమోదాలు అవసరం లేదు. 500 చదరపు మీటర్లు మించిన ప్లాట్లలో సెల్లార్లు నిర్మించవచ్చు. టీడీఆర్ బాండ్ కమిటీలో రెవెన్యూ అధికారులు, సబ్-రిజిస్ట్రార్లను తొలగించి, ప్రక్రియలను వేగవంతం చేశారు.దేశంలో మొదటిసారిగా భవన, లేఅవుట్ ఆమోదాలకు ఏకీకృత సింగిల్ విండో క్లియరెన్స్ వ్యవస్థను అమలు చేస్తున్నారు. ఇది బిల్డర్లకు సమయాన్ని ఆదా చేస్తుంది. హై-రైజ్ భవనాలకు సడలింపులు, నాన్-హై-రైజ్ భవనాల ఎత్తును 18 మీటర్ల నుంచి 24 మీటర్లకు పెంచారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ రేట్లను 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడం, రెపో రేట్ కట్‌తో హౌసింగ్ లోన్లు చౌకగా దొరకడం మరింత మేలు చేస్తోంది.నాలా చట్టాన్ని రద్దు చేసి, వ్యవసాయ భూములను నాన్-అగ్రికల్చరల్ ఉపయోగాలకు మార్చడానికి సౌలభ్యం కల్పించారు. విశాఖపట్నం, విజయవాడలో మెట్రో రైలు, భోగాపురం ఎయిర్‌పోర్ట్, హైవేల విస్తరణ వంటి మౌలిక సదుపాయాలు కూడా రియల్ ఎస్టేట్ రంగానికి బలం చేకూరుస్తున్నాయి. ఈ నిర్ణయాలతో రాష్ట్ర రియల్ ఎస్టేట్ రంగం 2025లో 15-20 శాతం వృద్ధి చెందుతుందని నిపుణులు అంచనాలు మార్కెట్ వర్గాలు వేస్తున్నాయి.

## పెద్దిరెడ్డి ఫ్యామిలీ దూరమౌతోందా



**కడప-సూర్య వాస్తవం, అక్టోబరు 6:** జైలు నుంచి విడుదలైన మిథున్ రెడ్డి జగన్మోహన్ రెడ్డిని ఎందుకు కలవలేదు? జగన్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని ఎందుకు తన ఇంటికి పిలవలేదు? పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సడన్ గా ఎందుకు ప్రెస్ మీట్ పెట్టారు? చంద్రబాబుతో ఎటువంటి ఒప్పందం లేదని ఎందుకు చెప్పారు? చివరివరకు జగన్మోహన్ రెడ్డి తోనే తాము నడుస్తామని ఎందుకు ప్రకటించారు? చంద్రబాబు తమను వేధిస్తున్నారని ఎందుకు చెప్పారు? ఇప్పుడు పొలిటికల్ వర్గాల్లో ఇదే చర్చ నడుస్తోంది.

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## ఎవరెస్ట్‌పై మంచు తుఫాను బీభత్సం..

(మొదటి పేజీ తరువాయి)

ఈ ప్రభావంతో కర్మా వ్యాలీ, కాంగ్షుంగ్ వైపు ట్రెక్కింగ్ చేస్తున్న వాళ్లు క్యాంప్ సైట్ల వద్ద చిక్కుకుపోయారు. రంగంలోకి దిగిన అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. తుఫాను కారణంగా మంచు చరియలు విరిగిపడి మూసుకుపోయిన దారులను స్థానికుల సాయంతో క్లియర్ చేస్తున్నారు.ఇప్పటి వరకూ దాదాపు 350 మందిని రక్షించినట్లు సమాచారం. వాళ్లందరినీ ఆదివారం నాటికే క్యూదాంగ్ పట్టణానికి తరలించారు. మరో 200 మందిని దశలవారీగా కిందకు తీసుకురావడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. 16 వేల అడుగుల కంటే ఎక్కువ ఎత్తులో వారంతా చిక్కుకుపోయినట్లు చైనా మీడియా పేర్కొంది. ప్రస్తుతం అక్కడ సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు వెల్లడించింది.

## వ్యూహం లేని ప్రచారం..

(మొదటి పేజీ తరువాయి)

ఫలితంగా 2019 ఎన్నికల్లో వైసీపీ భారీ విజయాన్ని సాధించిందని చెప్పవచ్చు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత సోషల్ మీడియా విభాగం నియంత్రణ తప్పినట్లుగా కనిపించింది. పార్టీ ఆధీనంలో ఉన్న పేజీల్లో అసభ్య పదజాలం, అనవసర విమర్శలు, నిర్ధారణలేని సమాచారం ఎక్కువగా రావడం ప్రారంభమైంది. దీని వల్ల పార్టీ ఇమేజ్ దెబ్బతిన్నదనే అభిప్రాయం ఎక్కువగా వినిపించింది.2024 ఎన్నికల్లో వైసీపీ ఎదుర్కొన్న తీవ్ర పరాజయానికి కూడా సోషల్ మీడియా దుర్వినియోగం ఒక కారణమని అనేక రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఎన్నికల తరువాత కూడా కొందరు పాత అలవాట్లను వదలకపోవడం వల్ల పోలీసులు కేసులు నమోదు చేయడం, అరెస్టులు జరగడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో జగన్ అధినాయకత్వం సోషల్ మీడియా కార్యకర్తలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి, “హద్దులు దాటొద్దు” అని హెచ్చరించినప్పటికీ, కొందరు మాత్రం అభిమానంతో, ఆవేశంతో చేస్తున్న పోస్టులు పార్టీకి నష్టం కలిగిస్తున్నాయిఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు దీనికి ఉదాహరణలుగా నిలిచాయి. రాజధాని అమరావతి ప్రాంతంలో వర్షాల వల్ల ఏర్పడిన పరిస్థితులపై వైసీపీ సోషల్ మీడియా వర్గాలు ప్రచారం చేయగా, ఇతర రాష్ట్రాల ఫొటోలను వాడడం వల్ల విమర్శలు ఎదురయ్యాయి. అలాగే ఆసియా కప్ సందర్భంగా క్రికెటర్ తిలక్ వర్మ (తో జగన్ ఉన్నట్లు ఒక ఫొటోను వైరల్ చేయడం తీవ్ర విమర్శల పాలైంది. అసలు ఆ ఫొటో నిజం కాదని బయటపడటంతో ప్రభుత్వం అనుకూల మీడియా వైసీపీపై ఫేక్ ప్రచారం చేస్తున్నదని దాడి చేసింది.ఈ సంఘటనల వల్ల పార్టీ సోషల్ మీడియా విభాగం సమర్థవంతంగా పనిచేయడంలో విఫలమైందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. వైసీపీ అధినాయకత్వం సరైన మార్గనిర్దేశం ఇవ్వకపోవడంతో జగన్‌కి తెలియకుండానే ఆయన ప్రతిష్ఠ దెబ్బతింటోందని వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికైనా పార్టీ సోషల్ మీడియా నిర్వహణపై కఠిన నియంత్రణలు తీసుకోకపోతే భవిష్యత్తులో మరిన్ని సమస్యలు తలెత్తే అవకాశముందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు.

## మహిళా ఓటు బ్యాంక్ పై కన్ను



**రాజమండ్రి–సూర్య వాస్తవం, అక్టోబరు 6:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మహిళా ఓటు బ్యాంకు ఎప్పటినుంచో కీలకపాత్ర పోషిస్తోంది. గత ఎన్నికల్లో వైసీపీ దీనిపై పెద్ద ఎత్తున ఆధారపడింది. ఆ సమయంలో దాదాపు 40 శాతం ఓట్లు ఆ పార్టీకి వచ్చాయి. అధికారంలోకి రాకపోయినా 11 సీట్లు మాత్రమే గెలుచుకున్నప్పటికీ ఓటు శాతంలో మాత్రం గణనీయమైన స్థాయిని సాధించింది. ఈ ఓటింగ్‌లో మహిళల శాతం 26 పైగానే ఉందని పార్టీ వర్గాలు చెప్పాయి. అందువల్ల మహిళలు తమకు పూర్తిగా అండగా ఉన్నారని, వారు నిజంగా “మహిళా పార్టీ” అనిపించుకున్నామని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పలుమార్లు ప్రస్తావించారు.కానీ 2024 ఎన్నికల తర్వాత పరిస్థితులు మెల్లగా మారుతున్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పుడు మహిళల ఓటు బ్యాంకును ఆకర్షించే దిశగా వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తున్నారు. ఎన్నికల ముందు వాగ్దానం చేసిన పథకాలతో పాటు మరికొన్ని కొత్త పథకాలను ఆయన ప్రవేశపెట్టారు. ఇప్పటికే “సూపర్ సిక్స్” కింద ఆర్టీసీ లో మహిళలకు ఉచిత ప్రయాణం, “తల్లికి వందనం” పథకాలను అమలు చేస్తున్నారు. దసరా సందర్భంగా మరో రెండు ముఖ్యమైన పథకాలను మహిళలకు అంకితం చేయబోతున్నారని అధికార వర్గాల సమాచారం.అవి ఎన్టీఆర్ విద్యాలక్ష్మి, ఎన్టీఆర్ కళ్యాణ లక్ష్మి పథకాలు. విద్యాలక్ష్మి పథకం కింద బాలికలు తమ చదువును ఉన్నత స్థాయికి కొనసాగించేందుకు సులభ వడ్డీ రుణాలు పొందే అవకాశం ఉంటుంది. ఒక్కొక్కరికి లక్ష రూపాయల వరకు రుణం బ్యాంకుల ద్వారా అందించనున్నారు. వీటిని సులభమైన ఈఎంఐల రూపంలో తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. మరోవైపు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా పెళ్లి చేసుకునే యువతులకు కూడా ఒక్కొక్కరికి లక్ష రూపాయల రుణాన్ని అందజేయాలని నిర్ణయించారు.ఈ రెండు పథకాలు కూడా మధ్యతరగతి, పేద కుటుంబాల మహిళలకు ఉపయుక్తంగా మారుతాయని ప్రభుత్వం నమ్ముతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయం ప్రకారం ఈ పథకాలు మహిళా ఓటు బ్యాంకును మరింత బలపరుస్తాయి. వైసీపీ ఇప్పటి వరకు మహిళా ఓటర్లను తమ అంకితభావంతోనే నిలుపుకుంటామనుకుంది. కానీ కొత్తగా వస్తున్న సంక్షేమ పథకాల వల్ల ఆ వ్యూహం తప్పిపోతుందేమోనన్న ఆందోళన వారికి పెరుగుతోంది.అసలైన పరీక్ష మాత్రం రాబోయే ఎన్నికలలోనే ఉంటుంది. మహిళలకు అందిస్తున్న ఈ సహాయాలు ఏ పార్టీకి లాభం చేకూరుస్తాయో, ఎవరికీ నష్టం కలిగిస్తాయో అనేది ఆ సమయానికే తేలుతుంది. కానీ ఇప్పటివరకైతే, మహిళల మద్దతు కోసం రెండు ప్రధాన పార్టీల మధ్య పోటీ మరింత ఉత్కంఠభరితంగా మారినట్టే కనిపిస్తోంది.

# మీరూ సిందూర్ వీరుల్లాంటివారే

(మొదటి పేజీ తరువాయి)

విజయవాడ, తిరుపతి, గుంటూరు, గ్రేటర్‌విశాఖ, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్లు పరిశుభ్రతలో రాష్ట్రం పేరు నిలబెట్టాయని వివరించారు. హోం కంపోస్టింగ్, సోర్స్ సెగ్రిగేషన్, సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ నిషేధం, ఈ–వేస్ట్ మేనేజ్‌మెంట్, బీట్ ద హీట్, గ్రీన్ ఆంధ్రప్రదేశ్ ...ఇలా ఒక్కో నెల ఒక్కో థీమ్‌తో ఫలితాలు సాధించామన్నారు. ప్రజల నుంచి పొడి చెత్త సేకరించి వారికి నిత్యావసరాలు తిరిగిచ్చేలా స్వచ్ఛరథం తెచ్చామని, త్వరలో మరో 100 మండలాలకు రథాలు రానున్నాయని తెలిపారు. గత ప్రభుత్వం కేంద్రం ఇచ్చిన స్వచ్ఛ భారత్ నిధులను సద్వినియోగం చేసుకోలేకపోయిందని, 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వదిలేసి పోయిందని విమర్శించారు. తిరుమలను కూడా అపరిశుభ్రంగా మార్చారని, చెత్త పన్ను వేసి చెత్తను మాత్రం వదిలేశారని దుయ్యబట్టారు. వచ్చే ఏడాది జనవరి 1 నాటికి ఏపీని చెత్తరహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యమని సీఎం తెలిపారు. స్వచ్ఛమైన, పచ్చనైన, ఆరోగ్యకవంతమైన రాష్ట్రం కోసం అందరం పనిచేద్దామని పిలుపునిచ్చారు. యూజ్ అంట్ త్రో పాలసీ కాదు.. యూజ్–రికవరీ–రీయూజ్ పాలసీ అమలు చేస్తున్నామని తెలిపారు. సంజీవని పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి రూ. కోటి బీమా అందించేలా యాక్సెస్ బ్యాంకుతో ఒప్పందం చేసుకున్నామన్నారు. కాగా, ప్రతి నెల మూడో శనివారం సీఎం ‘స్వర్ణాంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర’ అవగాహన కార్యక్రమంలో పాల్గొంటున్నారని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. “కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి ఉన్న 85 లక్షల టన్నుల చెత్తను ఏడాదిలోగా తొలగించాలని సీఎం ఆదేశించారు. ఆయన చెప్పిన దానికంటే 15 రోజుల ముందే చెత్తను తొలగించేశాం” అని తెలిపారు. అనంతరం 75 మందికి అవార్డులను ప్రదానం చేశారు.

**శుభ్రతలో ఇలా భాగమయ్యాం: విజేతలు**

“నాకు 350 ఇళ్లు కేటాయించారు. తడిచెత్త, పొడిచెత్త వేరుచేసే విషయంపై ఉదయం 11 గంటల వరకు ఆ ఇళ్లలోని వారికి అవగాహన కల్పిస్తున్నాం. మధ్యాహ్నం నుంచి కాలువలను శుభ్రపరుస్తున్నాం” అని పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన విజేత తౌడురాజు సభలో వివరించారు. వంట చేయడం వల్ల వచ్చే చెత్తను కంపోస్టుగా తయారుచేసి కూరగాయాలు పండిస్తున్నవైనాన్ని గుంటూరుజిల్లా పొన్నూరు మండలానికి చెందిన విజేత అనే మహిళ తెలిపారు. ఈ సభలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దిరెడ్డి ఫ్యామిలీ దూరమౌతోందా

(మొదటి పేజీ తరువాయి)

పెద్దిరెడ్డి కుటుంబం అంటేనే చంద్రబాబుకు ప్రత్యర్థి. ఆపై దశాబ్దాల వైరం. అదే పెద్దిరెడ్డి వైయస్సార్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడు. రాజశేఖర్ రెడ్డితో మంచి అనుబంధము ఉంది. ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి రాజకీయ ప్రయాణంలో అడుగులు వేసింది ఈ కుటుంబం. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తరువాత పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి జగన్ అత్యంత ప్రాధాన్యం ఇస్తూ వచ్చారు. అయితే సడన్ గా ఈ పరిణామాలు ఏంటి? అనేది పొలిటికల్ వర్గాల్లో ఒక రకమైన చర్చ. వరుసగా జరుగుతున్న పరిణామాలతో ఏదో జరుగుతోందన్న అనుమానాలు మాత్రం పెరుగుతున్నాయి.జగన్మోహన్ రెడ్డి కోసం పరితపించారు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి( అప్పట్లో కాంగ్రెస్ లో ముఖ్యమంత్రిగా ఉన్న కిరణ్ కుమార్ రెడ్డిని తీవ్రంగా వ్యతిరేకించి.. జగన్మోహన్ రెడ్డికి అండగా నిలబడ్డారు. రాయలసీమ మొత్తాన్ని జగన్మోహన్ రెడ్డి కంట్రోల్లో పెట్టే విధంగా పావులు కదిపారు పెద్దిరెడ్డి. అందుకే జగన్మోహన్ రెడ్డి సైతం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఎనలేని ప్రాధాన్యం ఇచ్చారు. అయితే 2024 ఎన్నికల ఫలితాలు జగన్మోహన్ రెడ్డిని ఆశ్చర్యపరిచాయి. పెద్దిరెడ్డి పై అనుమానం పెంచాయి. రాయలసీమ మొత్తం కూటమి ప్రభంజనం సృష్టిస్తే.. చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి కుటుంబం ఎలా గెలిచింది

అన్నది జగన్మోహన్ రెడ్డిలో పుట్టుకొచ్చిన అనుమానం. ఏదైనా మ్యాచ్ ఫిక్సింగ్ ఉందా? అన్నంతగా అనుమానం పెరిగినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇవి క్రమేపి పెరుగుతూ వచ్చాయి. పెద్దిరెడ్డి కుటుంబాన్ని జగన్ దూరం చేసుకునే పరిస్థితి వచ్చినట్లు బయట ప్రచారం జరుగుతోంది.అయితే ఈ మొత్తం పరిణామాల వెనుక సజ్జల రామకృష్ణారెడ్డి ఉన్నారు అన్నది ప్రధాన ఆరోపణ. బయట కూడా అదే ప్రచారం సాగుతోంది. జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితులు, పార్టీలో నెంబర్ 2 స్థానానికి ఎదిగిన నేతలను.. ఒక పద్ధతి ప్రకారం బయటకు పంపించడంలో సజ్జల రామకృష్ణారెడ్డి పాత్ర ఉందన్నది ఒక అనుమానం. ముఖ్యంగా కొన్ని జిల్లాల్లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం ఆధిపత్యాన్ని సహించలేకపోయారట సజ్జల. పైగా వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆర్థిక వ్యవహారాలన్నీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి చూసేవారు. పార్టీ కోసం తాము కష్టపడితే ఆర్థికంగా పెద్దిరెడ్డి కుటుంబం బలోపేతం అయింది అన్నది సజ్జలలో ఉన్న అనుమానం అని వైసిపి వర్గాలు అంతర్గత చర్చలో చెబుతుంటాయి. అందుకే ఒక వ్యూహం ప్రకారం జగన్మోహన్ రెడ్డిలో అనుమానాలు పెంచడంలో సజ్జల రామకృష్ణారెడ్డి సక్సెస్ అయినట్లు తెలుస్తోంది. అందుకే లిక్కర్ కుంభకోణం జరిగిన తర్వాత పూర్తిగా సీన్ మారినట్లు సమాచారం. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కొన్ని రకాల ఒప్పందాలు జరిగినట్టు.. కూటమి ప్రభుత్వానికి పెద్దిరెడ్డి కుటుంబం సరెండర్ అయినట్లు ఒక కొత్త ప్రచారం పుట్టుకొచ్చింది. ఇవన్నీ పెద్దిరెడ్డి కుటుంబానికి తీవ్ర మనస్తాపానికి గురిచేసినట్లు తెలుస్తోంది. అయితే ఒకే ఒక్క వ్యూహంతో వైసీపీలో పెద్దిరెడ్డి ప్రత్యర్థులు ప్రచారం మొదలు పెట్టినట్లు సమాచారం. ఆయన ముందు ఏకైక ఆప్షన్ బిజెపి అన్నట్టు ఒక సీన్ క్రియేట్ చేసినట్లు తెలుస్తోందిగన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ ను స్వయంగా జైలుకు వెళ్లి పరామర్శించారు జగన్మోహన్ రెడ్డి. అటు తరువాత ఆయన బెయిల్ కోసం కూడా న్యాయ సహాయం చేశారు జగన్ మోహన్ రెడ్డి. జైలు నుంచి బయటకు వచ్చాక తన ఇంటికి పిలిపించుకొని మరి వల్లభనేని వంశీని పరామర్శించి ధైర్యం చెప్పారు. కానీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి విషయంలో అలా చేయలేదు. కనీసం పరామర్శించలేదు. తన ఇంటికి పిలవలేదు. అదే సమయంలో పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టారు. తమను చంద్రబాబు వేధించారని.. అతనితో ఎటువంటి ఒప్పందాలు లేవని తేల్చి చెప్పారు. అంతటితో ఆగకుండా జగన్మోహన్ రెడ్డి తోనే చివరి వరకు ప్రయాణం అని ప్రకటించారు. ప్రత్యేకంగా ఈ ప్రకటన చేయాల్సిన అవసరం లేదు. ఎందుకంటే జగన్ తో పెద్దిరెడ్డి కుటుంబానికి ఆ స్థాయిలో సాన్నిహిత్యం ఉంది. ఎప్పుడైతే మిథున్ రెడ్డి ఆ ప్రకటన చేశారు తెర వెనుక ఏదో జరుగుతోందన్న అనుమానం పెరిగింది. అయితే ఈ మొత్తం ఎపిసోడ్లో సజ్జల వైపే అందరి వేళ్ళు చూపిస్తున్నాయి. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# జనంలోకి జనసేన

(మొదటి పేజీ తరువాయి)

జనసేన పార్టీ శాసనసభా పక్ష సమావేశం శనివారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగింది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో పాటు పలువురు పార్టీ కీలక నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో పవన్ కల్యాణ్ కొన్ని కీలక అంశాలను పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. పార్టీని సంస్థాగతంగా పటిష్టం చేయడంలో భాగంగా, ప్రతి ఐదు నియోజకవర్గాలకు ఒక ఎమ్మెల్యేను ఇన్ ఛార్జ్ గా నియమించారు. ఈ ఇన్ ఛార్జ్‌లు తమకు కేటాయించిన నియోజకవర్గాల్లో పార్టీ కార్యకలాపాలను పర్యవేక్షించడం, స్థానిక నాయకత్వాన్ని సమన్వయం చేయడం, సమస్యలను గుర్తించి పరిష్కరించడంలో సహాయపడటం వంటి ముఖ్య బాధ్యతలను నిర్వర్తించాల్సి ఉంటుంది. కేవలం జనసేన పార్టీ బలోపేతం గురించే కాకుండా, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ఇచ్చిన హామీలు, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరేలా చూడటం, పారదర్శక పాలన అందించడంలో క్రియాశీలక పాత్ర పోషించడం దీని ఉద్దేశం. ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు తమ నియోజకవర్గాలకే పరిమితం కాకుండా, ప్రజల్లో విస్తృతంగా పర్యటించాలని పవన్ సూచించారు. క్షేత్ర స్థాయిలో సమస్యలను తెలుసుకోవడం, వాటి పరిష్కారానికి ప్రభుత్వ యంత్రాంగంతో సమన్వయం చేసుకోవడం ఈ పర్యటనల ముఖ్య లక్ష్యం.పార్టీ బలోపేతానికి పవన్ కల్యాణ్ త్రిశూల వ్యూహం రూపొందించారు. ఇది మూడు ప్రధాన అంశాలపై ఆధారపడి ఉంది. మొదటిది ప్రభుత్వపరమైన సమన్వయం. జనసేన నేతలు, కార్యకర్తలు క్షేత్ర స్థాయి సమస్యలను గుర్తించి, వాటిని ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి తీసుకురావాలి. ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా కేడర్ పని చేయాలి. రెండోది సంస్థాగత పటిష్టత. నియోజకవర్గాల ఇన్ ఛార్జ్‌ల నియామకం ద్వారా పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేయడం ఇందులో ఓ భాగం. బూత్ స్థాయి కమిటీల వరకు క్రియాశీలకంగా ఉండేలా చూడాలని, యువతను,

మహిళలను పార్టీలోకి ఆహ్వానించి, వారికి తగిన బాధ్యతలు అప్పగించాలని సూచించారు. మూడోది జనంలోకి జనసేన. పవన్ కల్యాణ్ స్వయంగా జిల్లాల్లో పర్యటించడం ద్వారా ప్రజల్లోకి చొచ్చుకుపోవాలనుకుంటున్నారు. గతంలో వారాహి విజయ యాత్ర స్ఫూర్తితో మరింత విస్తృతంగా ప్రజలతో మమేకం కావడం ఈ వ్యూహంలో భాగం.ప్రభుత్వంలో కీలక బాధ్యతలు, మరోవైపు సినిమా రంగంలో కమిట్‌మెంట్ల కారణంగా పవన్ కల్యాణ్ బిజీగా ఉంటున్నారు. ఇకపై కొంత సమయాన్ని జనం కోసం కేటాయించాలని నిర్ణయించుకున్నారు. ఈ నెల నుంచే పవన్ కల్యాణ్ జిల్లాల పర్యటనకు కార్యాచరణ సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ పర్యటనల్లో ఆయన కేవలం అధికారిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా, పార్టీ కార్యకర్తలతో, సామాన్య ప్రజలతో నేరుగా సమావేశం కానున్నారు. తన బాధ్యతలను సమర్థవంతంగా సమన్వయం చేసుకుంటూ, పార్టీని బలమైన రాజకీయ శక్తిగా తీర్చిదిద్దాలని పవన్ కల్యాణ్ గట్టి సంకల్పంతో ఉన్నట్లు తెలుస్తోంది. జనసేన పార్టీని కేవలం కూటమిలో భాగస్వామిగానే కాకుండా, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును నిర్ణయించగలిగే ఒక బలమైన శక్తిగా నిలబెట్టాలనే లక్ష్యంతో పవన్ కల్యాణ్ అడుగులు వేస్తున్నారు. మరి సంస్థాగత మార్పులు, క్షేత్ర స్థాయి పర్యటనలతో కూడిన ఈ సమన్వయ వ్యూహం జనసేనకు రాబోయే రోజుల్లో ఏ విధంగా ఫలితాలనిస్తుందో చూడాలి.

# అర్థం కానీ కవిత వ్యూహం

**హైదరాబాద్– సూర్య వాస్తవం, అక్టోబరు 6:** భారత రాష్ట్ర సమితి నుంచి సస్పెండ్ చేయడంతో కవిత పూర్తి స్థాయి జాగృతి నేతగా మారిపోయారు. ఎమ్మెల్సీ పదవికి చేసిన రాజీనామాను ఆమోదించినా ఆమోదించకపోయినా ఆ పదవి లేనట్లుగానే వ్యవహరిస్తున్నారు. ఇప్పుడు జాగృతిని బలోపేతం చేసుకునేందుకు కార్యవర్గాన్ని నియమించారు. జిల్లాల వారీగా క్యాడర్ ను రెడీ చేసుకుంటున్నారు. అయితే ఇప్పటి వరకూ ఆమె జాగృతిని రాజకీయ పార్టీగా ప్రకటించలేదు.జాగృతిలో పదవులన్నింటినీ మైనార్టీలు, గిరిజనులకే కేటాయిస్తున్నారు. ప్రధాన పదవుల్లో వారినే నియమిస్తున్నారు. ఇంత కాలం వారికి ఏ పార్టీలోనూ రాజకీయ ప్రాధాన్యత దక్కడంలేదని అంటున్నారు. అందుకే తాను ప్రాధాన్యం ఇస్తున్నానంటున్నారు. ఇక బీసీల ఎలాగూ ఉద్యమం చేస్తున్నారు. అదే విషయాన్ని గొప్పగా చెప్పుకుంటున్నారు. ఇప్పటికే సోషల్ మీడియాను కూడా కాస్త బలంగానే నిర్వహిస్తున్నారు.ఇదంతా చేస్తున్న కవిత జాగృతిని రాజకీయ పార్టీగా ప్రకటించడం మాత్రం మర్చిపోయారు. ముందుగా పార్టీ నిర్మాణాన్ని ప్రారంభించి ఆ తర్వాత పార్టీ ప్రకటన చేయాలని ప్లాన్ చేసుకున్నట్లుగా కనిపిస్తోంది. ఆమె సొంత పార్టీ పెట్టుకోవడం, రాజకీయాల్లో కొనసాగడం ఖాయమని అందరికీ స్పష్టత ఉంది. అలాంటప్పుడు మంచి రోజు చూసుకుని పార్టీని ప్రకటించకుండా? కాలమే నిర్ణయిస్తుందని చెప్పడం.. పార్టీని నిర్మించుకోవడం ఎందుకన్న ప్రశ్న వస్తోంది. కానీ కవిత తన రాజకీయం తాను చేస్తున్నారు.త్వరలో కల్వకుంట్ల కవిత



రాష్ట్ర వ్యాప్త పర్యటనలు చేపట్టనున్నారు. ఈ పర్యటనల్లో మేధావులు, కవులు, కళాకారులు, వివిధ రంగాల నిపుణులతో సమావేశాలు నిర్వహించనున్నారు. ప్రజలతో పాటు ఈ రంగాల ప్రముఖుల సలహాలు, సూచనల ఆధారంగా మూడో విడత కార్యవర్గాన్ని త్వరలో ప్రకటిస్తామని కవిత తెలిపారు. కొత్త బాధ్యతలు అప్పగించిన వారు సంస్థ ఆశయాలకు అంకితమై పనిచేయాలని సూచించారు. ఈ నియామకాలు వెంటనే అమలులోకి వస్తాయని తెలిపారు.కవిత తన రాజకీయ వ్యూహంలో భాగంగా త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా పర్యటించనున్నట్లు ప్రకటించారు. ఈ పర్యటనలో ఆమె కేవలం సంస్థాగత సమావేశాలకే పరిమితం కాకుండా, వివిధ జిల్లాల్లోని మేధావులు, కవులు, కళాకారులు, సామాజిక కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. వారి అభిప్రాయాలు, సూచనలను స్వీకరించనున్నారు. ప్రజల నుంచి వచ్చిన సలహాల ఆధారంగానే కమిటీ మూడో దశ నియామకాలు ఉంటాయని ఆమె చెప్పారు. దీన్నిబట్టి కవిత, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తన రాజకీయ కార్యకలాపాలను రూపొందించుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ ఉద్యమ కాలంలో ఆమె పోషించిన పాత్ర, తెలంగాణ జాగృతి ద్వారా సంపాదించుకున్న గుర్తింపును తిరిగి ప్రజల మధ్యకు తీసుకెళ్లి తన రాజకీయ భవిష్యత్తుకు బాటలు వేయాలనుకుంటున్నారు.బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ కావడం, ఇప్పుడు జాగృతి పునరుత్తేజం చేయడం.. ఇవన్నీ కవిత భవిష్యత్ రాజకీయ ప్రణాళికలపై తీవ్రమైన చర్చకు దారితీస్తున్నాయి. ఆమె కేవలం జాగృతి వేదికగా సామాజిక ఉద్యమకారిణిగా మాత్రమే కొనసాగుతారా? లేకుంటే ఈ వేదికను ఉపయోగించుకుని కొత్త రాజకీయ పార్టీని స్థాపిస్తారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రస్తుతానికి ఆమె ప్రకటనలు పూర్తిగా సామాజిక న్యాయం, తెలంగాణ అస్తిత్వం, ప్రజల సలహాల సేకరణ చుట్టూ తిరుగుతున్నాయి. అయితే, బీఆర్ఎస్ పార్టీ బలహీనపడుతున్న ఈ తరుణంలో, ఆమె ఎంచుకున్న ఈ మార్గం తెలంగాణ రాజకీయాలపై ప్రభావం చూపవచ్చు.

## సంపాదకీయం

### పీఓకేలో తిరుగుబాటు

# భారత్‌కి ఆయుధమా..

పాక్ ఆక్రమిత కశ్మర్ లో ఇప్పుడు ప్రజా తిరుగుబాటు జరుగుతోంది. ప్రజలంతా పాక్ ప్రభుత్వంపై తిరుగబడుతున్నారు. అన్నీ స్తంభించిపోయాయి. ప్రజల్ని కట్టడి చేయడానికి పాకిస్తాన్ పెద్ద ఎత్తున సైన్యాన్ని పంపింది. వారు ఆందోళనలపై కాల్పులు జరిపి కొంత మంది చనిపోవడానికి కారణం అయ్యారు. ఇది అగ్నికి ఆజ్యం పోసినట్లయింది. ఇప్పుడు పీవోకేలో పరిస్థితి నివురుగప్పిన నిప్పులా ఉంది. తిరుగుబాటుదారులు పాకిస్తాన్ ప్రభుత్వం వద్ద 30కిపైగా డిమాండ్లు పెట్టారు. షాబాజ్ షరీఫ్ ప్రభుత్వం చర్చలకు కమిటీని నియమించిది. ఆ డిమాండ్లను తీర్చేంత శక్తి పాక్ ప్రభుత్వం వద్ద లేదు. ఏదో విధంగా టైంపాస్ చేయాలని.. ఘర్షణలు చెలరేగకుండా.. తిరుగుబాటును ఆపేయాలని అనుకుంటోంది. అక్కడ జరుగుతున్న మానవహక్కుల ఉల్లంఘనపై భారత్ స్పందించింది. వాటికి పాకిస్తాన్ ను బాధ్యత వహించేలా చేయాలని అంతర్జాతీయ సమాజాన్ని కోరుతోంది. ఇటీవల ఆఫ్ఘన్ శివార్లలో సొంత దేశ ప్రజలపై సైన్యంతో మిస్సైళ్ల దాడి చేయించింది పాకిస్తాన్. ముప్ఫై మందికిపైగా చనిపోయారు. వారంతా టెర్రరిస్టులని పాక్ చెప్పుకుంది. ఓ వైపు బలూచిస్తాన్, మరో ఆఫ్ఘన్ సరిహద్దు ప్రాంతాలు, మరో వైపు పీవోకే ఇలా.. అన్ని వైపుల నుంచి పాకిస్తాన్ సమస్యలను ఎదుర్కొంటోంది. ఇలాంటి సమయంలో భారత్ పాకిస్తాన్ కు హెచ్చరికలు జారీ చేస్తోంది. ఆ దేశం మళ్లీ ఉగ్రవాద కార్యకలాపాలను పెంచుతోందని .. ఈ సారి కుట్రలు చేస్తే ప్రపంచ పటంలో లేకుండా చేస్తామని హెచ్చరికలు జారీ చేస్తోంది. పహల్గాం దాడితో ఉగ్రవాదులపై ప్రతీకార చర్యగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్ తర్వాత, పాక్ ఆక్రమిత కాశ్మీర్ గురించి చర్చ జరుగుతోంది. కాశ్మీర్‌లోని ఒక భాగాన్ని పాకిస్తాన్ ఆక్రమించుకుంది. భారతదేశంలో పీవోకేలో చేరాలనే డిమాండ్లు పెరిగాయని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. పీవోకే అనేది భారత్‌లోని భాగమే. త్వరలోనే పీఓకే భారతదేశంలో మళ్లీ చేరుతుందని చెప్పారు. పీవోకే యుద్ధం ద్వారా కాకుండా, చర్చల ద్వారా దేశానికి తిరిగి వస్తుందని అనుకోవాలా? ఇది ఎలా సాధ్యమని ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. కాశ్మీర్‌లోని ఒక భాగాన్ని పాకిస్తాన్ ఆక్రమించుకున్నందుకు దేశ ప్రజలకు ఇది బాధాకరమైన విషయంగా మిగిలిపోయింది. గిల్గిట్ బాల్టిస్తాన్ నుంచి హుంజా లోయ వరకు భారతదేశంలోకి తిరిగి రావడానికి ఎదురుచూస్తున్నాం అని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పాకిస్తాన్ ఆక్రమించిన కాశ్మీర్‌ను తిరిగి తీసుకురావడం అనేది ప్రభుత్వం ప్రకటన మాత్రమేనా లేదా నిజంగా పీఓకేను తిరిగి భారత్‌లో విలీనం సాధ్యమవుతుందా అనే విషయాలపై రాజ్‌నాథ్ సింగ్ ప్రకటన కొన్ని సమాధానాలను ఇచ్చింది. పీవోకే అంశాన్ని పదేపదే ప్రస్తావించడం అంటే పాకిస్తాన్‌పై చర్చలకు ఒత్తిడి పెంచడం. మరోవైపు భారత ప్రతినిధులు ప్రపంచంలోని పలుదేశాలకు వెళ్లి పాక్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని.. దాని ద్వారా ప్రపంచానికి కలుగుతున్న నష్టాన్ని కళ్లకు కట్టినట్లు వివరిస్తూ పాక్ పై దౌత్యపరంగా ఆధిపత్యం చెలాయిస్తున్నారు. పీవోకేను తిరిగి తీసుకురావడానికి రెండు మార్గాలు మాత్రమే ఉన్నాయి. మొదటి మార్గం చర్చలు జరపడం, రెండవ మార్గం సైన్యాన్ని రంగంలోకి దింపి యుద్ధం చేయడం. పీవోకేపై మాట్లాడటానికి పాక్ మీద ఒత్తిడి పెంచి చర్చలకు రప్పించాలని ప్లాన్ చేస్తోంది కేంద్రం. అది అంత సులభం కాదు. 2019లో పార్లమెంట్‌లో అమిత్ షా పీవోకే గురించి ప్రకటన చేసినప్పుడు, దేశం మొత్తం భావోద్వేగానికి లోనైంది. పీవోకే భారత్ లోని ఓ ముక్క మాత్రమే కాదు, అది ముఖ్యమైన భాగం. గిల్గిట్ నుంచి బాల్టిస్తాన్ వరకు ఉన్న ప్రాంతం భూతల స్వర్గం లాంటిది. పాకిస్తాన్ ఆక్రమించిన కాశ్మీర్ భాగం మూడు భాగాలు అయింది. పాకిస్తాన్ ద్వారా చైనా ఆక్రమణలోకి వెళ్ళిన ఒక భాగం, దీనిని అక్సాయి చిన్ అని పిలుస్తారు. రెండవ భాగం గిల్గిట్ బాల్టిస్తాన్, మిగిలిన మూడవ భాగం పీవోకే. పాకిస్తాన్ ఆక్రమించిన కాశ్మీర్‌లోని 5,180 చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని చైనాకు ఇచ్చింది. రెండవ భాగం అంటే గిల్గిట్‌లో 14 జిల్లాలు ఉండగా, మిగిలిన భాగం పీవోకేలో 10 జిల్లాలు ఉన్నాయి. స్వాతంత్ర్యం సమయంలో జమ్మూ కాశ్మీర్ రాజు హరి సింగ్ వేరుగా ఉండాలని చెప్పకపోతే పాకిస్తాన్ కాశ్మీర్‌లోని ఈ భాగాన్ని ఆక్రమించేది కాదు. 1947లో విభజన తర్వాత కొన్ని రోజులకు పీవోకే ఏర్పాటు ప్రారంభమయింది. 1947 ఆగస్టు 12న హరి సింగ్ భారత్‌లోనూ, పాకిస్తాన్‌తోనూ ఉండనని నిర్ణయించుకున్నాడు. జమ్మూ కాశ్మీర్‌ను స్వతంత్ర ప్రాంతంగా ఉంచాడు. కానీ కొన్ని రోజుల తర్వాత పాకిస్తాన్ సైన్యం కాశ్మీర్‌లోకి చొచ్చుకువచ్చింది. 1947 అక్టోబర్ 22న - పాకిస్తాన్ గిరిజనులు ట్రక్కులలో కాశ్మీర్‌లోకి చొరబడ్డారు. అక్టోబర్ 23న జమ్మూ కాశ్మీర్‌లోని కొన్ని ప్రాంతాలను ఆక్రమించారు. దాని తరువాత. పాకిస్తాన్ పాలనపై అసంతృప్తి, పీవోకేను ఉగ్రవాద కేంద్రంగా ఉపయోగించడం ఓ కారణం. ఆపరేషన్ సింధూర్లో లష్క, జైష్ ఉగ్రవాద కేంద్రాలను లక్ష్యంగా చేసుకున్న వాటిలో ఎక్కువ భాగం పీవోకేలో ఉన్నాయి. పాకిస్తాన్ ఆక్రమించిన కాశ్మీర్‌లో వారిపై వ్యతిరేకత వినిపిస్తున్న చిత్రాలు సర్వసాధారణం. పీవోకేలో ముజఫ్ఫరాబాద్, నీలం లోయ, మీర్‌పూర్, కోట్లీ వంటి ప్రాంతాలు ఉన్నాయి. ఈ ప్రాంతాలు చాలా అందంగా ఉంటాయి, కానీ పాకిస్తాన్ తమ స్వలాభం కోసం వాటి రూపురేఖలు మార్చింది. మీర్‌పూర్ నుండి భింబర్ లోయ వరకు నివసించే ప్రజలు పాకిస్తాన్ నుంచి విముక్తి పొంది శ్రీనగర్, సోనమార్గ్, గుల్మార్గ్ ప్రజల వంటి జీవితాన్ని కోరుకుంటున్నారు. ఇదంతా వ్యూహాత్మకమేనని అంచనా వేస్తున్నారు. రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఇటీవల .. పాకిస్తాన్ తీరుపై హెచ్చరికలు జారీ చేయడానికి కూడా ప్రత్యేకమైన వ్యూహం ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది. పాక్ ఆక్రమిత కశ్మీర్ ను స్వాధీనం చేసుకోవడం బీజేపీ ప్రభుత్వానికి దీర్ఘకాల లక్ష్యం. ఏ చిన్న అవకాశం వచ్చినా వదిలి పెట్టేందుకు సిద్ధంగా లేదు. భారతదేశం వద్ద ఉన్న దానికంటే చైనా, పాకిస్తాన్ ఆక్రమణలో అధిక భూభాగం ఉంది. పాకిస్తాన్ పీవోకేలోని పెద్ద భాగాన్ని చైనాకు అప్పగించింది. దాంతో చైనా పాకిస్తాన్‌లో తమ ప్రభావాన్ని పెంచుకుంటూ భారత్ పై ఆధిపత్యం కోసం చూస్తోంది. రోడ్డు ద్వారా కొత్త మార్గాన్ని నిర్మిస్తోంది. చైనా గిల్గిట్ ద్వారా పాకిస్తాన్‌లోకి వెళ్తుంది. పీవోకే భారతదేశంలో చేరితే, అన్ని రకాల విభజన సమస్యల నుంచి ఉగ్రవాదం వరకు పరిష్కారం అవుతాయి. పీవోకే భారతదేశంలో చేరితే, పాకిస్తాన్, చైనా మధ్య సంబంధం బలహీనపడుతుంది. పీవోకే ద్వారా ఆ దేశాలు సహచరులుగా ఉన్నాయి. పీవోకే లభిస్తే, భారత సరిహద్దులు నేరుగా ఆఫ్ఘనిస్తాన్‌తో కలుస్తాయి. అయితే పీవోకేను స్వాధీనం చేసుకునే క్రమంలో దేశమంతా అలజడి రేగాలని కోరుకోవడం లేదు. సింపుల్ గా పనులు పూర్తి చేయాలని అనుకుంటోంది. ఆ దిశగానే జరుగుతున్న ప్రణాళికల్ని అమలు చేస్తున్నట్లుగా అనుకోవచ్చు

# జనంలోకి జనసేన



**విజయవాడ, సూర్య వాస్తవం, అక్టోబర్ 6:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అధికార కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్నజనసేన పార్టీ, సంస్థాగత బలోపేతంపై పూర్తిస్థాయిలో దృష్టి సారించింది. పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ దిశగా పటిష్టమైన కార్యాచరణను రూపొందించారు. కేవలం ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండటమే కాకుండా, పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడానికి, రాబోయే ఐదేళ్లలో ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంచడానికి త్రిశూల వ్యూహం అమలు చేయాలని ఆయన తన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. జనసేన పార్టీ శాసనసభా పక్ష సమావేశం శనివారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగింది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో పాటు పలువురు పార్టీ కీలక నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో పవన్ కల్యాణ్ కొన్ని కీలక అంశాలను పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. పార్టీని సంస్థాగతంగా పటిష్టం చేయడంలో భాగంగా, ప్రతి ఐదు నియోజకవర్గాలకు ఒక ఎమ్మెల్యేను ఇన్ ఛార్జ్ గా నియమించారు. ఈ ఇన్ ఛార్జ్‌లు తమకు కేటాయించిన నియోజకవర్గాల్లో పార్టీ కార్యకలాపాలను పర్యవేక్షించడం, స్థానిక నాయకత్వాన్ని సమన్వయం చేయడం, సమస్యలను గుర్తించి పరిష్కరించడంలో సహాయపడటం వంటి ముఖ్య బాధ్యతలను నిర్వర్తించాల్సి ఉంటుంది. కేవలం జనసేన పార్టీ బలోపేతం గురించే కాకుండా, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ఇచ్చిన హామీలు, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరేలా చూడటం, పారదర్శక పాలన అందించడంలో క్రియాశీలక పాత్ర పోషించడం దీని ఉద్దేశం. ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు తమ నియోజకవర్గాలకే పరిమితం కాకుండా, ప్రజల్లో విస్తృతంగా పర్యటించాలని పవన్ సూచించారు. క్షేత్ర స్థాయిలో సమస్యలను తెలుసుకోవడం, వాటి పరిష్కారానికి ప్రభుత్వ యంత్రాంగంతో సమన్వయం చేసుకోవడం ఈ పర్యటనల ముఖ్య లక్ష్యం. పార్టీ బలోపేతానికి పవన్ కల్యాణ్ త్రిశూల వ్యూహం రూపొందించారు. ఇది మూడు ప్రధాన అంశాలపై ఆధారపడి ఉంది. మొదటిది ప్రభుత్వపరమైన సమన్వయం. జనసేన నేతలు, కార్యకర్తలు క్షేత్ర స్థాయి సమస్యలను గుర్తించి, వాటిని ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి తీసుకురావాలి. ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా కేడర్ పని చేయాలి. రెండోది సంస్థాగత పటిష్టత. నియోజకవర్గాల ఇన్ ఛార్జ్‌ల నియామకం ద్వారా పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేయడం ఇందులో ఓ భాగం. బూత్ స్థాయి కమిటీల వరకు క్రియాశీలకంగా ఉండేలా చూడాలని, యువతను, మహిళలను పార్టీలోకి ఆహ్వానించి, వారికి తగిన బాధ్యతలు అప్పగించాలని సూచించారు. మూడోది జనంలోకి జనసేన. పవన్ కల్యాణ్ స్వయంగా జిల్లాల్లో పర్యటించడం ద్వారా ప్రజల్లోకి చొచ్చుకుపోవాలనుకుంటున్నారు. గతంలో వారాహి విజయ యాత్ర స్ఫూర్తితో మరింత విస్తృతంగా ప్రజలతో మమేకం కావడం ఈ వ్యూహంలో భాగం. ప్రభుత్వంలో కీలక బాధ్యతలు, మరోవైపు సినిమా రంగంలో కమిట్‌మెంట్ల కారణంగా పవన్ కల్యాణ్ బిజీగా ఉంటున్నారు. ఇకపై కొంత సమయాన్ని జనం కోసం కేటాయించాలని నిర్ణయించుకున్నారు. ఈ నెల నుంచే పవన్ కల్యాణ్ జిల్లాల పర్యటనకు కార్యాచరణ సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ పర్యటనల్లో ఆయన కేవలం అధికారిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా, పార్టీ కార్యకర్తలతో, సామాన్య ప్రజలతో నేరుగా సమావేశం కానున్నారు. తన బాధ్యతలను సమర్థవంతంగా సమన్వయం చేసుకుంటూ, పార్టీని బలమైన రాజకీయ శక్తిగా తీర్చిదిద్దాలని పవన్ కల్యాణ్ గట్టి సంకల్పంతో ఉన్నట్లు తెలుస్తోంది. జనసేన పార్టీని కేవలం కూటమిలో భాగస్వామిగానే కాకుండా, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును నిర్ణయించగలిగే ఒక బలమైన శక్తిగా నిలబెట్టాలనే లక్ష్యంతో పవన్ కల్యాణ్ అడుగులు వేస్తున్నారు. మరి సంస్థాగత మార్పులు, క్షేత్ర స్థాయి పర్యటనలతో కూడిన ఈ సమన్వయ వ్యూహం జనసేనకు రాబోయే రోజుల్లో ఏ విధంగా ఫలితాలనిస్తుందో చూడాలి.

# రియల్ రంగానికి బూమ్

**విశాఖపట్టణం, సూర్య వాస్తవం, అక్టోబర్ 6:** ఆంధ్రప్రదేశ్‌లో రియల్ ఎస్టేట్ రంగం తిరిగి గాడిలో పడటానికి ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తోంది. భవన నిర్మాణ , లేఅవుట్ ఆమోదాల సరళీకరణ, సింగిల్ విండో క్లియరెన్స్ వ్యవస్థ, అమరావతి అభివృద్ధికి స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటు, భూ వివాదాల తగ్గింపు వంటి అనేక చర్యలు తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ఏపీ భవన నియమాలు-2017 , ఏపీ భూమి అభివృద్ధి నియమాలు-2017లో మార్పులు తీసుకుని, రియల్ ఎస్టేట్ రంగాన్ని బలోపేతం చేసింది. లేఅవుట్‌లలో కనీస రోడ్డు వెడల్పును 12 మీటర్ల నుంచి 9 మీటర్లకు తగ్గించారు. గేటెడ్ కమ్యూనిటీలకు , హై-రైజ్ భవనాలకు ఆమోదాలు సరళీకరించారు. 30 మీటర్లకు పైబడిన భవనాలకు మాత్రమే పర్యావరణ డెక్ అనుమతులు అవసరం, ఐదు అంతస్తులకు దిగువ భవనాలకు ఆమోదాలు అవసరం లేదు. 500 చదరపు మీటర్లు మించిన ప్లాట్లలో సెల్లార్లు నిర్మించవచ్చు. టీడీఆర్ బాండ్ కమిటీలో రెవెన్యూ అధికారులు, సబ్-రిజిస్ట్రార్లను తొలగించి, ప్రక్రియలను వేగవంతం చేశారు. దేశంలో మొదటిసారిగా భవన, లేఅవుట్ ఆమోదాలకు ఏకీకృత సింగిల్ విండో క్లియరెన్స్ వ్యవస్థను అమలు చేస్తున్నారు. ఇది బిల్డర్లకు సమయాన్ని ఆదా చేస్తుంది. హై-రైజ్ భవనాలకు సడలింపులు, నాన్-హై-రైజ్ భవనాల ఎత్తును 18 మీటర్ల నుంచి 24 మీటర్లకు పెంచారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ రేట్లను 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడం, రెపో రేట్ కట్‌తో హౌసింగ్ లోన్లు చౌకగా దొరకడం మరింత మేలు చేస్తోంది. నాలా చట్టాన్ని రద్దు చేసి, వ్యవసాయ భూములను నాన్-అగ్రికల్చరల్ ఉపయోగాలకు మార్చడానికి సౌలభ్యం కల్పించారు. విశాఖపట్నం, విజయవాడలో మెట్రో రైలు, భోగాపురం ఎయిర్‌పోర్ట్, హైవేల విస్తరణ వంటి మౌలిక సదుపాయాలు కూడా రియల్ ఎస్టేట్ రంగానికి బలం చేకూరుస్తున్నాయి. ఈ నిర్ణయాలతో రాష్ట్ర రియల్ ఎస్టేట్ రంగం 2025లో 15-20 శాతం వృద్ధి చెందుతుందని నిపుణులు అంచనాలు మార్కెట్ వర్గాలు వేస్తున్నాయి.

# ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల కార్యక్రమం

## 15 క్యాటగిరీలలో 54 జిల్లా స్థాయి అవార్డుల ప్రదానం







**అనంతపురం కలెక్టరేట్, సూర్య వాస్తవం, అక్టోబర్ 6:** అనంతపురం నగరంలోని హెూటల్ అలెగ్జాండర్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు - 2025లో భాగంగా జిల్లా స్థాయి అవార్డుల సెర్మనీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డిఆర్ఓ ఏ.మాలోల, జడ్పి సిఈఓ శివశంకర్, డిపిఓ నాగరాజునాయుడు, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో అనంతపురం జిల్లాకు స్వచ్ఛ జిల్లా అవార్డు - 2025 రావడం గర్వకారణం అని, ఇందుకు చాలా సంతోషంగా ఉందని, ఇది భవిష్యత్తుకు ఎంతో ప్రోత్సాహం ఇస్తుందన్నారు. జిల్లాని అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకెళ్లాలని పని చేస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు ఇచ్చి అందరికి ప్రోత్సాహం అందించారన్నారు. భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు. పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడంపాటు విసర్జించిన, పారవేసిన పదార్థాలను జాగ్రత్తగా పారవేయడం చేయాలని, స్వచ్ఛ ఆంధ్రను తీసుకురావాలని పనిచేయడం జరుగుతోందని పేర్కొన్నారు. మనందరి ఆరోగ్యం కోసం పనిచేస్తున్న వారందరికీ అవార్డులు ఇచ్చి ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. దేశంలోనే జిల్లాను అగ్రగామిగా నిలపాలని, రాష్ట్ర అభివృద్ధిలో మనం అందరం పాలుపంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు - 2025లో అవార్డులు పొందిన వారందరికీ అభినందనలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో “స్వచ్ఛ జిల్లా అవార్డు - 2025”కు అనంతపురం జిల్లా ఎంపికవడం ఎంతో గొప్పదన్నారు. స్వచ్ఛ మున్సిపాలిటీ కింద తాడిపత్రి మున్సిపాలిటీకి రాష్ట్రస్థాయి అవార్డు రావడం, జిల్లా స్థాయిలో వివిధ క్యాటగిరీలకు సంబంధించి మొత్తం 54 అవార్డులను అందజేయడం జరిగిందని, అవార్డులు వచ్చేందుకు క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది ఎంతో కష్టపడి పని చేశారని, అందరి సహకారంతో అవార్డులు వచ్చాయన్నారు. పరిశుభ్రంగా ఉంటే మంచి ఆరోగ్యం లభిస్తుందని, పరిశుభ్రత ఎంతో పవిత్రమైనదన్నారు. వచ్చే ఏడాది జాతీయ స్థాయిలో అవార్డులు సాధించాలన్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్ మాట్లాడుతూ భవిష్యత్తులోను జిల్లాకు అవార్డులు వచ్చేలా అందరూ పనిచేయాలన్నారు. పలువురు అవార్డు పొందిన వారు మాట్లాడుతూ అవార్డులు పొందడం పట్ల సంతోషం వ్యక్తం చేసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం 15 క్యాటగిరీలలో 54 అవార్డులు పొందిన స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, అయా శాఖల అధికారులు, సిబ్బందికి స్వచ్ఛ ఆంధ్ర అవార్డులను ఎంపీ, జాయింట్ కలెక్టర్, తదితరులు అందజేశారు. చివరగా అవార్డు అందుకున్న వారితో ఎంపీ, జాయింట్ కలెక్టర్, తదితరులు గ్రూప్ ఫోటో దిగారు. అనంతరం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి “స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు - 2025” కార్యక్రమంలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొనగా, లైవ్ ద్వారా ఈ కార్యక్రమాన్ని ఎంపీ, జాయింట్ కలెక్టర్, తదితరులు వీక్షించారు. అంతకుముందు ఎంపీ, జాయింట్ కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్, డిఆర్ఓ, తదితరులు అందరికి నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ బట్ట బ్యాగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ పావని, డిఎంహెచ్ఓ డా. ఈబి.దేవి, సమగ్ర శిక్ష ఎపిసి శైలజ, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, మెప్మా పిడి విశ్వజ్యోతి, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు డిస్కవరి అనిల్, భానుజ, ఆయా శాఖల అవార్డు పొందిన అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## టమోటా రైతులకు అండగా ఉంటాం

**◆రైతులు ఆందోళన చెందొద్దని హామీ ఇచ్చిన మంత్రి అచ్చెన్నాయుడు**



**పతికొండ టౌన్, సూర్యవాస్తవం, అక్టోబర్ 6:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు టమోటా ధరలపై రైతులకు భరోసా ఇచ్చారు. ఏవైనా ఇబ్బందులు తలెత్తినపుడు, రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు. ఆదివారం రాప్తాడు మార్కెట్‌లో టమోటా ధరలు గరిష్టం రూ.18, కనిష్టం రూ.9, మోడల్ ధర రూ.12గా ఉన్నాయి. 30-40 మెట్రిక్ టన్నుల సరుకు పత్తికొండ మార్కెట్‌కు వస్తుందని, దసరా సెలవుల కారణంగా 10 టన్నులు అదనంగా చేరినట్లు, రోడ్లపై 2వ గ్రేడ్ క్వాలిటీ టమాటాలు వేసి గందరగోళం సృష్టించబడినట్లు మంత్రి వివరించారు. ఇప్పటివరకు 10 మెట్రిక్ టన్నుల టమోటాలను వివిధ రైతు బజార్లకు పంపించామని, ఈ రోజు పత్తికొండ మార్కెట్ నుంచి 10 మెట్రిక్ టన్నులు చిత్తూరు ప్రొసెసింగ్ యూనిట్‌కు, 15మెట్రిక్ టన్నులు రైతు బజార్లకు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రకు సరుకు వర్షాల కారణంగా తగ్గిన నేపథ్యంలో, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల టమాటా అమ్మకాలు మందగించాయని మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు. ప్రస్తుతం టమాటాలకు ట్రెండింగ్ ధర బట్టి రైతులకు మంచి ధర లభిస్తోంది. ఏవైనా ఇబ్బందులు తలెత్తితే ప్రభుత్వం అన్ని విధాలుగా రైతులను ఆదుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు.

## వీరశైవ సంక్షేమ సంఘం సభ్యుల సమావేశం



**కనేకల్, సూర్యవాస్తవం, అక్టోబర్ 6:** కనేకల్ పట్టణంలోని స్థానిక చిక్కనేశ్వర కళ్యాణ మండపంలో వేలూరు మరియప్ప, టీ.ఎం. మృత్యుంజయ శాస్త్రి, హెచ్ఎం విశ్వనాథ్ శాస్త్రి, యువరాజ్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో వీరశైవ సంక్షేమ సంఘం సభ్యుల సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో సభ్యులు జగత్ జ్యోతి బసవేశ్వరుని విగ్రహ ప్రతిస్థాపన గురించి సభ్యుల సూచనలను, సలహాలను తీసుకునేందుకు ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. కనేకల్ మండల కేంద్రంలోని ఈ సమావేశానికి కుమార్ గౌడ, శరబణ గౌడ, మంజునాథ్, జగదీష్, తిప్పే స్వామి, పెండేకల్లు నాగరాజు మరియు వీరశైవ కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

## కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడికి పరామర్శ



**రాయచోటి, సూర్యవాస్తవం, అక్టోబర్ 6:** కుడి కాలు ఫ్యాక్చర్ అయి బాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రాష్ట్ర కిసాన్ సెల్ ఆర్గనైజర్ సింగం రామకృష్ణారెడ్డిని మదనపల్లె పట్టణములోని తన నివాసంలో సోమవారం వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న అన్నమయ్య జిల్లా డిసిసి చీఫ్ సెక్రటరీ అమీర్, రాయచోటి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బాబా సర్దార్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు అమీర్ భాష లు పరమర్శించారు. శనివారం సింగం రామకృష్ణారెడ్డి ద్విచక్ర వాహనంలో ఇంటికి వస్తున్న సమయంలో ఓ యువకుడు బుల్లెట్ లో వచ్చి ఢీకొనడంతో కాలు ఫ్రాక్చర్ అయిందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సింగం రామకృష్ణారెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్ అర్జీలను వెంటనే పరిష్కరించాలి

**◆తహసిల్దార్ నరసింహకుమార్**





**రాయచోటి, సూర్యవాస్తవం, అక్టోబర్ 6:** పీజీఆర్ఎస్‌లో వచ్చే అర్జీలకు నాణ్యతతో పరిష్కారం చూపాలని తాహసిల్దార్ నరసింహా కుమార్ కిందిస్థాయి అధికారు లను ఆదేశించారు.సోమవారం మండల కార్యాలయం హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి స్వీకరించిన విజ్ఞప్తులను నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించాలని విఆర్ఓ, సర్వేయర్, రెవిన్ ఇన్స్పెక్టర్, సిబ్బందిని సూచించారు. క్షేత్రస్థాయిలో నిశితంగా అర్జీలను పరిశీలించి నిర్దిష్ట కాలపరిమితిలోగా ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలు మండల దాటి జిల్లాస్థాయి వరకు వెళ్లకూడదన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.


# ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసినా ఫలితమేదీ?

**విలేకరి ఇంట్లో 2017లో సుమారు 14 తులాల బంగారు, మూడు లక్షల డబ్బు చోరీ**

**అంత డబ్బు, బంగారు రికవరీ చేయలేం అంటూ ఎఫ్ఐఆర్ క్లోజ్ అంటున్న పోలీసు బాస్‌లు**

**బాధితుడికి తెలియకుండానే ఎఫ్ఐఆర్ క్లోజ్ ఎలా?**


APPM Order No. 470,500.
FIRST INFORMATION REPORT
1. Dist: YSR Kadapa PS: Rayachoty U/G Year: 2017 FIR 549/2017 Date: 12-8-2017
2. 1. Act: IPC Sections: 454, 380 IPC.
2. Other Acts & Sections:
(c) Date/ Years of Birth: 39 years (d) Nationality: Indian - Hindu
(e) Passport No: - Date of issue: - Place of issue: -
(f) Occupation: Sakshi Reporter
(g) Address: Arindla veedhi, Kothapeta, Ramapuram, Rayachoty town
7. Details of Known/Suspected/Unknown accused with full Particulars: (Attach separate sheet if necessary).
Un-Known offenders


ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ - చిత్తూరు జిల్లా
(నారా చంద్రబాబు నాయుడు గారు ఆం.ప్ర. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులవారి చిత్తూరు జిల్లా పర్యటన)
రశీదు
: 12
M Vali Basha
Rayachoty
Annamaiah (Dist)
B529 0349 8537
307 483649
Gold and Cash Theft Recovery
: Kuppam
: 26/06/2024
కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్,
చిత్తూరు.



**అన్నమయ్య బ్యూరో, సూర్యవాస్తవం, అక్టోబర్ 6:** అన్నమయ్య జిల్లాలోని రాయచోటి నియోజకవర్గం రాయచోటిలోని కొత్తపేట రామాపురంలో నివాసం ఉంటున్న ఓ పాత్రికేయుడి నివాసంలో పట్టపగలే చోరీ జరిగి ఇంటిలో ఎవరు లేని సమయంలో ఇంటి తాళాలు పగలగొట్టి బీరువా పగలగొట్టి సుమారు 14 తులాల బంగారు మూడు లక్షల రూపాయలు నగదును గుర్తుతెలియని దుండగులు దొంగలించినప్పటికీ అప్పటి పోలీసులు కేవలం నామమాత్రంగా వచ్చి ఆ ప్రాంతాన్ని తనిఖీ చేసి వెళ్ళారే తప్ప అప్పటినుంచి నేటి వరకు కూడా ఎలాంటి స్పందన లేదని బాధితులు వాపోతున్నారు. చోరీ జరిగినప్పటి నుంచి అనునిత్యం కడప జిల్లా ఎస్పీ లకు అదేవిధంగా రాయచోటి అన్నమయ్య జిల్లా ఆయన అనంతరం అన్నమయ్య జిల్లా పోలీస్ బాస్ లకు ఎంతోమందికి ఫిర్యాదులు చేసినప్పటికీ


రాయచోటిలో పట్టపగలే చోరీ
● అపహరణకు గురైన 12 తులాల బంగారం, రూ.2.40 లక్షల నగదు
రాయచోటి రూరల్: రాయచోటి పట్టణ పరిధిలోని కె.రామాపురం ప్రాంతం ఆరు ఇళ్ల వీధిలో శనివారం పట్టపగలే చోరీ
సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ మహేశ్వర్‌రెడ్డి

నామ మాత్రంగా పిలిపించి రికవరీ చేస్తాం అదే పని మీద ఉన్నాం త్వరలో రికవరీ అవుతుంది అంటూ కల్లబొల్లి మాటలు చెప్పారే తప్ప ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదని వాపోయారు. బాధితులు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్తూ ఎంతోమంది సమస్యలను పరిష్కరిస్తూ ఉన్నప్పటికీ తన సమస్యనే పరిష్కరించే నాధుడే లేదా అన్న ఆరోపణలు అయితే భారీగా వినవస్తున్నాయని చెప్పవచ్చు . కానీ 2017 ఆగస్టు 12న ఇంటిలో చోరీ జరిగినప్పటికీ అప్పటినుంచి ఎన్నో ప్రజా ఫిర్యాదుల్లో వెళ్లి విన్నవించుకున్న ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే పలుచోట్ల పోలీస్ స్టేషన్ పరిధిలలో ఎన్నో దొంగతనాలు జరుగుతున్నప్పటికీ వాటిని సంబంధిత పోలీస్ వాసులు రికవరీ చేశామంటూ కొంతమంది బాధితులకు వారి ఎఫ్ఐఆర్ కు రికవరీ చేయించడం జరుగుతుంది. కానీ ఈ ఎఫ్ ఐ ఆర్ కు ఎందుకు రికవరీ లేదు కేవలం తాను విలేకరిని అని చేయడం లేదా తాను విలేకరిగా ఉన్న సమయంలో పోలీస్ లపై కాస్త కఠినంగా ఏమైనా వ్యవహరింవారని రికవరీ చేయడం లేదా అన్న కోణంలో కూడా చాలామంది ఆలోచించడం జరిగింది కానీ అతను పనిచేసిన అన్ని సంవత్సరాల లో కూడా ఏ ఉన్నతాధికారిని కూడా దుర్భాషలాడిన సందర్భం లేదని కేవలం ఇతనికే ఎందుకు రికవరీ చేయడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. చివరకు ఈ ప్రభుత్వం ఏర్పడ్డాక 2024 జూన్ 26న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పంలో ఏర్పాటు చేసిన సభకు వెళ్లి అక్కడ ఫిర్యాదు చేసుకున్నప్పటికీ అపాధితున్ని కేవలం పోలీస్ స్టేషన్కు పిలిచి కట్ట తడి తుడిపి రికవరీ చేయిస్తామని చెప్పి పోలీస్ బస్సులు కేవలం ఫోటోలు తీసుకుని పంపించారు తప్ప పలుమార్లు ఇలా చేయడమే తప్ప రికవరీ మాత్రం లేదని బాధితులు వాపోతున్నారు. ఈ దొంగతనం జరిగి సుమారు 8 సంవత్సరాలు గడుస్తున్నా కనీసం చిల్లి గవ్వ కూడా రికవరీ చేయకపోవడంపై ఆ బాధీత కుటుంబీకులు. పాత్రికేయు డు మనస్థాపానికి గురవడం కూడా జరుగుతుంది. ఇప్పటికైనా గౌరవ ముఖ్యమంత్రివర్యులు స్పందించి ఆ పాత్రికేయని ఎఫ్ఐఆర్ కు సంబంధిత పోలీస్ లకు తెలిపి రికవరీ చేయించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని బాధిత కుటుంబీకులు కోరుకుంటున్నారు.


రాయచోటిలో చోరీ
★ 12 తులాల బంగారు నగలు
★ రూ.2.40 లక్షలు నగదు చోరీ
రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటి పట్టణంలోని ఆరు ఇండ్ల సమీపంలో శనివారం రాత్రి చోరీ జరిగిందని పట్టణ సీఐ డి.మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు.
బీరువా తెరిచి చోరీకి పాల్పడిన దొంగలు

## అనంతపురంలో చెలరేగిపోయిన దొంగలు

**అనంతపురం క్రైం, సూర్యవాస్తవం, అక్టోబర్ 6:** అనంతపురం నగర శివారులో కేశవరెడ్డి, నారాయణ. ఎస్ఎస్ఎస్ కళాశాలల పరిసర ప్రాంతాల్లో దొంగలు చెలరేగిపోయారు. భారీ స్థాయిలో కంప్యూటర్లు ఎత్తుకెళ్లారు.మూడు రోజుల క్రితం దక్షిణామూర్తి నగర్‌లో మూడిళ్లల్లో లక్షలాది రూపాయల సొత్తు కొల్లగొట్టేశారు. అటు దసరా పండుగ.. స్కూళ్లకు వరుససెలవులు రావడంతో కుటుంబాలన్నీ ఊర్లకు వెళ్లిన సమయంలో పక్కా ప్లాన్‌తో చోరీలు చేశారు. పోలీసుల విచారణ ప్రారంభించారు.

## శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ప్రారంభం







**అన్నమయ్య బ్యూరో, సూర్యవాస్తవం, అక్టోబర్ 6:** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం నుండి ఐదు రోజులపాటు నిర్వహించనున్న ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంకు ఘనంగా శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ సి.హెచ్. రత్నకుమారి , ప్రొఫెసర్, ఆర్కే వ్యాలీ హాజరై విలువైన సూచనలు అందించారు. అలాగే విశిష్ట అతిథిగా డాక్టర్ జి.ఎన్. వివేకానందపాల్గొని ఉపాధ్యాయుల అభివృద్ధి, ప్రాధాన్యతపై వివరణాత్మకంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ సి.హెచ్. రత్నకుమారి, నేటి విద్యావ్యవస్థలో బోధన విధానాలు వేగంగా మారుతున్నాయని, ఫ్యాకల్టీ సభ్యులు సాంకేతికతతో పాటు సృజనాత్మకతను కలగలిపి విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని సూచించారు. బోధకులు నిరంతర అభ్యాసంతో, పరిశోధన దృష్టితో తమ జ్ఞానాన్ని విస్తరించుకోవడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలను ప్రేరేపించగలరని తెలిపారు.డాక్టర్ జి.ఎన్. వివేకానంద మాట్లాడుతూ, ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ ద్వారా ఉపాధ్యాయులు కొత్త బోధనా విధానాలు, పరిశోధనాపరమైన దృక్కోణం, ఆవిష్కరణాత్మక ఆలోచనా పద్ధతులు నేర్చుకోవచ్చని చెప్పారు. ఈ విధమైన కార్యక్రమాలు విద్యాసంస్థల్లో అకడమిక్ నాణ్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అభిప్రాయపడ్డారు.కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, కళాశాల యజమాన్యం ఫ్యాకల్టీ మరియు విద్యార్థుల ప్రగతిని దృష్టిలో ఉంచుకుని, ఇలాంటి సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తోందని తెలిపారు. ఆధునిక బోధనా పద్ధతులు, డిజిటల్ లెర్నింగ్ టూల్స్, మరియు రీసెర్చ్ ఆధారిత బోధనను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ %ఖీణూ% నిర్వహిస్తున్నామన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా నిధుల మంజూరుకు సహకరించిన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ హెచ్. సుదర్శన్‌రావుకి, యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ కృష్ణయ్యకి, ఫ్యాకల్టీ డెవలప్మెంట్ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ ప్రశాంతికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల హెడ్‌లు, ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొని చురుకుగా స్పందించారు. కార్యక్రమాన్ని సమన్వయకర్త డాక్టర్ ఏ. నరేష్ సమన్వయం చేశారు. ఈ కార్యక్రమానికి వివిధ ఇంజనీరింగ్ కళాశాల నుండి సుమారు 38 మంది అధ్యాపకులు హాజరయ్యారని తెలియజేశారు. అంతిమంగా, పాల్గొన్న ఫ్యాకల్టీ సభ్యులు ఇలాంటి కార్యక్రమాలు తమ బోధనా నైపుణ్యాల పెంపుదలకు, విద్యార్థులకు ఉత్తమమైన బోధన అందించడంలో ఎంతో దోహదం చేస్తాయని అభిప్రాయపడ్డారు.

# పీజీఆర్ఎస్ అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలి

## జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్





**అన్నమయ్య బ్యూరో, సూర్యవాస్తవం, అక్టోబర్ 6:** పీజీఆర్ఎస్ అర్జీలకు సకాలంలో,నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

**అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్**

ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు.

**ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు**

రాయచోటి మండలం కొత్తపేటకు చెందిన దివ్య తనకు భూమి లేనప్పటికీ తన ఆధార్ నెంబర్ తో కొన్ని ఎల్ పి ఎం నెంబర్లు లింక్ అయి ఉన్నాయని దీనివల్ల తనకు తల్లికి వందనము లాంటి పథకాలు అందడం లేదని తన ఆధార్ నెంబర్కు తనకు లేని భూములకు లింకును తొలగించవలసిందిగా జిల్లాకలెక్టర్కు విన్నవించుకున్నారు. రాయచోటి మండలానికి చెందిన షేక్ షర్ఫుని తన భర్త చనిపోయిన తర్వాత తనకు వితంతు పింఛన్ అందడం లేదని తనకు వితంతు పింఛన్ అందేలా చూడగలరని జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు.పీలేరు మండలానికి చెందిన సురేంద్ర తన ఆధార్నంబరు తప్పుగా ఉన్నందున తనకు తల్లికి వందనం పథకం అందడం లేదని ఆన్లైన్లో ఆధార్ నెంబర్ సరి చేయడం కోసం సచివాలయంలో అర్జీ పెట్టుకున్నానని అయితే సమస్య పరిష్కారం కాలేదని తన సమస్య పరిష్కరించగలరని జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేలివ్వాలి

## సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు డి.రాజా సాహెబ్



**పత్తికొండ టౌన్, సూర్యవాస్తవం, అక్టోబర్ 6:** అధిక వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు 50వేల రూపాయలు పంట నష్ట పరిహారం ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి. రాజా సాహెబ్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బి. సురేంద్ర కుమార్, సిపిఐ మండల కార్యదర్శి యు. కారుమంచి లు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక చదువుల రామయ్య భవనం నుండి ర్యాలీ చేపట్టి నాలుగు స్తంభాల మండపం దగ్గర సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనే యులు అధ్యక్షతన వినూత్నంగా రోడ్డుపై టమోటాలు, ఉల్లిగడ్డలు, వేరుశనగ, పత్తి పంటలను పారబోసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు నెలల నుండి ఎడతెరిపిలేని వర్షం కురుస్తున్న పంట లన్నీ అధిక వర్షాల వల్ల తేమశాతం ఎక్కువ కుళ్లిపోయి పంటలని అర్థం తంగా పంట పొలాల్లోనే వదిలేస్తూ ఎకరాకు రెండు మూడు క్వింటాలు కూడా వచ్చే పరిస్థితి లేక వ్యవసాయానికి ఇచ్చిన అప్పులకు వడ్డీ కట్టలేక ఆత్మహత్య చేసుకున్న పరిస్థితి దాపురిస్తుందని ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు అధికారులు పంట పొలాల పరిశీలించి నష్టపోయిన పంటను అంచనా వేసి నష్టపరిహారం ఇవ్వాలని అసెంబ్లీలో మంత్రులు ఎమ్మెల్యేలు ఒక్క రోజు కూడా చర్చ చేయలేదని రైతుల ప్రభుత్వము లేక పెట్టుబడుదారులకు అనుకూలం ప్రభుత్వమని వారు ప్రశ్నించారు అయితే సావు కబురు సల్లగా అన్నట్లుగా వంకలు వాగులు దగ్గర మాత్రమే ఎకరా అర్థక్ర మాత్రమే నష్టపరిహారం అంచనా వేయాలని అధికారులకు ఆదేశించడం చాలా దుర్మార్గమని మిగతా పంటల పరిస్థితి ఏంటని ఆ నిర్ణయాన్ని మార్పు చేసి నష్టపోయిన ప్రతి రైతుకు ప్రతి ఎకరాకు నష్టపరిహారం ఇవ్వాలని పంట లు పండి మార్కెట్లో ధర లేక పారబోతున్న ఉల్లి క్వింటాలకు 3000 రూపాయలు టమోటా కిలో 20 రూపాయలు మద్దతు ధర ఇవ్వాలని గత రెండు నెలలుగా ఎడతెరపి లేకుండా కురిసిన అధిక వర్షాలకు రైతులు విస్తారంగా సాగుచేసిన పత్తి, ఉల్లి, వేరుశనగ, టమోటా, సజ్జ, జొన్న, కంది తదితర పంటలన్నీ పూర్తిగా నష్టపోవడం జరిగిందన్నారు. రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి రాక తీవ్రంగా నష్టపోయారని, అధిక వర్షాలకు నష్టపోయిన ప్రతి పంటకు ఎకరాకు 50 వేల రూపాయలు ఇవ్వాలని, రైతులు బ్యాంకుల్లో తీసుకున్న పంట రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రబీ సీజన్ లో పంటలు సాగు చేసుకునేందుకు 90% సబ్సిడీతో విత్తనాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసిల్దార్ హుస్సేన్ సాహెబ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కే ఉమాపతి సిపిఐ, ఏపీ రైతు సంఘం నాయకులు గురుదాసు. పెద్దఈరన్న, గిడ్డయ్య గౌడ్, నెట్టికంటయ్య, హెచ్ రంగన్న పెద్దహుల్తి ఉసేని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాగరాజు వెంకటరామిరెడ్డి, జోహారాపురం కాశి, పెద్దయ్య, మాదన్న, శ్రీనివాసులు పెద్దయ్య రవికుమార్ వీరేష్ శ్రీరాములు రాజప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

## భారీగా తరలివచ్చిన అభిమానులు, వైసీపీ నాయకులు







**రాయదుర్గం, సూర్యవాస్తవం, అక్టోబర్ 6:** సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్, రాయదుర్గం మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రముఖ వైసీపీ నాయకుడు గౌని ఉపేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని గౌని ఉపేందర్రెడ్డి నివాసంలో వైసీపీ నాయకులు, అభిమానులు, ప్రజా ప్రతినిధుల మధ్యలో ఉపేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు జరిగాయి. వేడుకలను గౌని శ్రీరామ్ రెడ్డి, జక్కల వడికి రిగ్ ఆనంద్రెడ్డి ఆధ్వర్యంలో భారీఏర్పాట్లు నిర్వహించారు. ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ..నా జన్మదిన వేడుకలకు నాయకులు ప్రజాప్రతినిధులు వైసిపి కార్యకర్తలు పార్టీలకు అతీతంగా ప్రజలు వచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ముందుంటానన్నారు. నన్ను అభిమానించే ప్రజల రుణం తీర్చుకోవడమే నా బాధ్యత అన్నారు.



## ఘనంగా వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

**పెనుకొండ, సూర్య వాస్తవం, అక్టోబర్ 6:** రొద్దం మండల కేంద్రం లో రామాయణ సృష్టికర్త వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ , వాల్మీకి కార్పొరేషన్ మాజీ చైర్మన్ పొగాకు రామచంద్ర, వాల్మీకి రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు, గోరంట్ల బీజేపీ అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, పాలసముద్రం సింగల్ విండో చైర్మన్ బెల్లాల్ చెరువు చంద్ర, అగ్రికల్చర్ మిషన్ డైరెక్టర్ బంగారు కృష్ణమూర్తి, సోమందేపల్లి ఎంపీపీ వెంకటరత్నం, కొట్టాల శ్రీరాములు, రొద్దం చంద్ర, తదితరులు వాల్మీకి నాయకులు పాల్గొన్నారు.

## ఇద్దరు ఎర్రచందనం స్మగ్లరు అరెస్ట్



**అన్నమయ్య బ్యూరో, సూర్యవాస్తవం, అక్టోబర్ 6:** అన్నమయ్య జిల్లా, రాయచోటి మండలం, రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్ లో నమోదైన క్రైమ్ నంబర్ 10/2021 (రెడ్ సాండల్ స్మగ్లింగ్ కేసు) లో ఇప్పటివరకు అప్స్కాండింగ్ (తప్పించుకొని ఉన్న) ముద్దాయిలుగా ఉన్న ఇద్దరు వ్యక్తులు, కొలిమి సుబాన్ భాషా, తండ్రి సుబ్బరాయుడు, శ్రీరాం నగర్, చెన్నూరు మండలం, కడప జిల్లా. అర్జున్, తండ్రి బాలయ్య, కొక్కరాయపల్లి, చెన్నూరు మండలం, కడప జిల్లా. అను ఇద్దరు ముద్దాయిలు గురించి వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు , 05.10.2025వ తేదీ సాయంత్రం సుమారు 6.00 గంటల సమయంలో, రాయచోటి అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ చలపతి గారు ఆధ్వర్యంలో, ముద్దాయిలను గాలివీడు రింగ్ రోడ్డు వద్ద గుర్తించి పట్టుకోవడం జరిగింది.తరువాత, ముద్దాయిలను సక్రమంగా అరెస్ట్ చేసి, కేసుకు సంబంధించిన విచారణా ప్రక్రియలు పూర్తి చేసి, సంబంధిత రికార్డుల తో పాటు రెడ్ సాండిల్ స్పెషల్ కోర్ట్, తిరుపతికి రిమాండ్కు పంపడం జరిగినది.

## పది మంది పేకాట రాయుళ్ల అరెస్ట్

◆ రూ. 4.23,200 లక్షల, 5 బైక్‌లు, 13 మొబైల్ ఫోన్ల సీజ్



**మదనపల్లె, సూర్యవాస్తవం, అక్టోబర్ 6:** అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె మండలంలో పేకాట స్థావరంపై పోలీసులు దాడులు జరిపి10మంది జూదరులను అరెస్టు చేశారు. జూదరుల అరెస్టుకు సంబంధించి మదనపల్లె తాలూకా సిఐ కళావెంకటరమణ తెలిపిన వివరాల మేరకు.. మదనపల్లె మండలం, కోటవారిపల్లె పంచాయతీ, బండకిందపల్లె వద్ద పెద్ద ఎత్తున పేకాట ఆడుతున్నట్లు పక్కా సమాచారం అందిందన్నారు. ఈ మేరకు అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, డిఎస్పీ మహేంద్ర ల ఆదేశాలతో దాడులు చేసి పది మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.4.23,200 లక్షల నగదు, 5బైక్ లు,13 మొబైల్ ఫోన్లు సీజ్ చేసి, పేకాట రాయుళ్లపై ఏపీ గేమింగ్ ఆక్ట్ కింద కేసులు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు.

## సైబర్ నేరాలు.. పోక్సో కేసులపై అవగాహన



**పుట్టపర్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 6:** గంజాయి , అక్రమ మద్యం , విక్రయించిన జూదాలు నిర్వహించిన అటువంటి వారిపై పోలీస్ శాఖ పరంగా కఠిన చర్యలు తప్పవని పోలీస్ అధికారులు హెచ్చరించారు,జిల్లా ఎస్పీ ఆదేశాలతో సోమవారం రాత్రి జిల్లా వ్యాప్తంగా వాహనాలు తనిఖీలతో పాటు మారుమూల గ్రామాలు ఊరి చివర ఉన్న కాలనీలలో పోలీస్ అధికారులు, సిబ్బంది, గ్రామసభలు నిర్వహించారు. సైబర్ క్రైమ్, భూతగాదాలు, మహిళలు చిన్నారులపై జరిగే నేరాలు , చీటింగ్ , సోషల్ మీడియా పోస్టులు, పోక్సో కేసుల వంటి వాటిపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా రౌడీ షీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా ఉంటుందని ఎక్కడైనా గొడవలు సృష్టించాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నేరాలు నియంత్రణ కోసం పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారని అందులో భాగంగా ప్రజల కూడా మీ మీ గ్రామాలలో ఎక్కడైనా ఏ సమస్యలు ఉన్న, అపరిచిత వ్యక్తులు ఎవరైనా సంచరిస్తున్న వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలియజేశారు,గ్రామాలలోని ప్రజలు అందరూ కలిసిమెలిసి ఐక్యమత్యంతో ప్రశాంతంగా జీవించాలని సూచించారు,గ్రామంలోనే( నైట్ హాల్ట్) పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు.

## 15వ ఆర్థిక సంఘం నిధులు వెంటనే రిలీజ్ చేయాలి

◆ జిల్లా కలెక్టర్ని కోరిన శ్రీసత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్



**పుట్టపర్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 6:** పెనుకొండ నియోజకవర్గం లో గ్రామపంచాయతీలలో చేసిన పనులకు చిల్లిగవ్వ ఇవ్వకుండా నిలిపివేశారని జిల్లా కలెక్టర్ ని కోరిన శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ తెలిపారు, పెనుకొండ నియోజకవర్గం లోని సర్పంచులతో కలిసి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ కి వినతి పత్రం అందజేశారు , అనంతరం సర్పంచుల నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు,ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ అధికారం ఉంది కదా అని అధికారులను అడ్డం పెట్టుకుని పెనుకొండ నియోజకవర్గం లోని మొత్తం సర్పంచుల నిధులను విడుదల చేయకుండా నిలిపివేసిన మంత్రి సవితపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో
# మహిళా పోలీసులకు భద్రత కరువు

- హెూంగార్డు కుటుంబానికి న్యాయం చేయాలి
- పోలీస్‌స్టేషన్ ఎదుట మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ ధర్నా, సీఐతో వాగ్వివాదం



**గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 6:** గోరంట్ల పోలీస్ స్టేషన్లో హెూంగార్డుగా పని చేస్తున్న ప్రియాంక బాయినీ ఇద్దరు డ్రైవర్లు వేధిస్తున్నారని సెల్ఫీ వీడియోలో రసాయనం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటనపై మాజీ మంత్రి, శ్రీ సత్య సాయి జిల్లా వైసీపీ అధ్యక్షురాలు ఉషా శ్రీ చరణ్ వైసిపి నాయకులతో కలసి గోరంట్ల పోలీస్ స్టేషన్కు చేరుకొని సీఐ బోయ శేఖర్‌తో ఆత్మహత్యాయత్నానికి కారణమైన ఇద్దరు డ్రైవర్లను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ వాగ్వివాదానికి దిగారు. అలాగే పోలీస్‌స్టేషన్ ఎదుట బైఠాయించి ప్రభుత్వానికి పోలీసులకు మంత్రి సవితమ్మకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ హెూంగార్డు కుటుంబానికి న్యాయం చేయాలని నినాదాలు చేశారు,మంత్రి సవిత అండతో టిడిపి నాయకులు షఫీవుల్లా, మైనుద్దీన్‌లు మహిళ హెూమ్ గార్డు సుగాలి ప్రియాంక వేధిస్తున్నారని సెల్ఫీ వీడియో తీసుకుంటూ కూల్ డ్రింక్ లో పురుగుల మందు కలుపుకొని తాగి ఆత్మహత్యాయత్నం చేసిన ఇంత వరకు కేసు నమోదు చేయలేదని ఆరోపించారు. గిరిజన మహిళకు న్యాయం చేయాలని గిరిజనులు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఉషశ్రీ చరణ్ గోరంట్ల పోలీస్ స్టేషన్ సిఐ శేఖర్ దగ్గరకు వెళితే, మహిళా హెూంగార్డుపై లేనిపోని నిందలు వేయడం జరిగిందన్నారు, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రెడ్ బుక్ రాజ్యాంగం అమలుచేస్తూ, టిడిపి నాయకులు మహిళలపై దాడులు చేయడం పనిగా పెట్టుకున్నారన్నారు. మంత్రి సవిత సొంత ఇలాకాలో మహిళల పట్ల బాధ్యత వహించకుండా, ఒక మహిళ అయ్యుండి ముద్దాయిలకు అండగా నిలబడడం సిగ్గుచేటుగా ఉందన్నారు, జగనన్న ప్రభుత్వంలో మహిళల కు ఏ చిన్న సమస్య వచ్చినా మహిళల కోసం బాధ్యతగా నిలబడి, మహిళల కోసం దిశ యాప్ ను ఏర్పాటు చేసి మహిళలకు అండగా ఉంటామన్నారు,మహిళా పోలీస్ సుగాలి ప్రియాంకకి వేధించిన ముద్దాయిలను అరెస్టు చేసి న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని ఉషాశ్రీ చరణ్ అన్నారు. ఈ సంఘటనపై నేషనల్ అధ్యక్షుడు దృష్టికి తీసుకెళ్లి పోరాటం చేస్తామని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో సోమందేపల్లి జడ్పిటిసి అశోక్, బంజారా సంఘం అధ్యక్షులు అంజి నాయక్, మండల కన్వీనర్ వెంకటేష్, ఉపసర్పంచ్ రాజారెడ్డి, రఘురాం రెడ్డి, అశ్వర్థ రెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాసులు, సంపత్ కుమార్, రంగారెడ్డి, భయపరెడ్డి, సత్యనారాయణ,రమణ రెడ్డితో పాటు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## సుగాలీలపై ఉషాశ్రీ చరణ్ కపట ప్రేమ

- రాజకీయ లబ్ధి కోసం హెూమ్ గార్డు కుటుంబాన్ని బజారుకిడ్చిన ఉషశ్రీ
- హెూంగార్డుకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది
- ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం



**గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 6:** కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక గోరంట్ల మండలానికి చెందిన హెూంగార్డు ప్రియాంక బాయి తన పర్సనల్ సమస్యలతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడితే దానిని రాజకీయ లబ్ధి కోసం మాజీ మంత్రి ఉష శ్రీ చరణ్ కపట ప్రేమ చూపుతూ హెూంగార్డు కుటుంబం పరువు బజారుకీర్చారని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రవి నాయక్ మరియు సర్పంచ్ సరోజ నాగే నాయక్, బంజారా సంఘం నాయకులు జగదీష్ నాయక్ తదితరులు ఆరోపించారు. సోమవారం సాయంత్రం గోరంట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. హెూమ్ గార్డ్ ప్రియాంక కు సిఐ బోయ శేఖర్ ఏపి సహాయాలు చేశారు అన్న సమాచారం తెలుసుకోకుండా అనవసరంగా సమస్యను పెద్దది చేయడానికి రాజకీయం బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,హెూమ్ మంత్రి అనిత, మంత్రి ఎస్ సవితమ్మ లపై కూడా ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. గత ప్రభుత్వంలో మంత్రిగా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో బంజారాలకు మీరు ఏమీ ఘనకార్యాలు చేశారో అందరికీ తెలుసు అన్నారు. ఇలాంటి పనికిమాలిన రాజకీయాలు చేయడం మానుకోవాలని, మంత్రి సవితమ్మ పరామర్శించలేదని విమర్శలు చేసే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని హెూంగార్డును పరామర్శించే ముందు మీతో చెప్పి చేయాలా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు ఇలాంటి సంఘటనలు జరగకుండాఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ సమావేశంలో భాగంగా హస్తకళల డైరెక్టర్ సోమశేఖర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కల్పించడం జరుగుతోందని ఎవరికి ఎలాంటి అన్యాయం జరగదని ఆరోపణలు చేసే ముందు వాస్తవాలు తెలుసుకొని ఒక మాజీ మంత్రిగా మాట్లాడాలని భాదిత కుటుంబానికి సహాయం చేయాల్సింది పోయి రాజకీయ లబ్ధి కోసం వారి సమస్యలను బజారుకిడ్చడం మంచి పద్ధతి కాదని ఇలాంటి రాజకీయాలు మానుకోవాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడు బోయ లక్ష్మీనారాయణ, బొట్టు శ్రీనివాసులు, జనసేన జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్, పాలసముద్రం సహకార సంఘం చైర్ పర్సన్ బెల్లాల చెరువు చంద్ర, తెలుగుదేశం పార్టీ నాయకులు నిత్యశ్రీ జ్యువెలర్స్ యజమాని నిమ్మల శ్రీధర్, మల్లాపల్లి మొహమ్మద్, కురుబ మహేంద్ర, రమేష్ కుమార్, గంగంపల్లి సుబహాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సత్యసాయి పుట్టపర్తి జిల్లాగా మారుద్దాం

**పుట్టపర్తి నుంచే ప్లాస్టిక్ రహిత పట్టణంగా నాంది పలుకుతాం**

**నియోజకవర్గంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందిస్తాం**

**కాలుష్య రహిత దీపావళి పండుగగా చేసుకుందాం**

**స్వచ్ఛ్ ఆంధ్ర జిల్లాస్థాయి అవార్డ్స్ కార్యక్రమంలో ప్రజలకు పిలుపునిచ్చిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**







**పుట్టపర్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 6:** ప్లాస్టిక్ రహిత జిల్లాగా సత్యసాయి పుట్టపర్తినీ తీర్చిదిద్దుదామని స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. పుట్టపర్తి శిల్పారామంలో సోమవారం స్వచ్ఛ ఆంధ్ర జిల్లాస్థాయి అవార్డ్స్ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి హాజరైన సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. ప్లాస్టిక్ నిర్మూలన కోసం పుట్టపర్తిని ప్లాస్టిక్ రహిత పట్టణంగా మార్చేందుకు ఇక్కడి నుంచే నాంది పలుకుతామని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల ప్రజలు అనేక వ్యాధులకు గురై ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. క్యాన్సర్ వంటి మహమ్మారి నిర్మూలనకు ప్లాస్టిక్ నిషేధమే ప్రథమ కర్తవ్యం అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో ప్లాస్టిక్ నిషేధిత పుట్టపర్తిగా మార్చి కాలుష్యం లేని పట్టణంగా మారుద్దామని తెలిపారు. అదేవిధంగా స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టి వినాయకులను మాత్రమే వాడే విధంగా ప్రజల్లో చైతన్యం రావాలని కోరారు. అలాగే ఈ దీపావళికి కాలుష్యం లేని టపాసులు వాడాలని అందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. దీపావళి పండుగ రోజుల్లో టపాసులు వల్ల కాలుష్యం పెరిగి వాతావరణం కలుషితం అవుతుందని తెలిపారు. వీటి వల్ల ప్రజలకు అనేక జబ్బులు వచ్చే అవకాశం ఉందని వీటి వాడకాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల నేటి సమాజంలో క్యాన్సర్ బారినబడి ఎక్కువమంది మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ వినియోగాన్ని బాగా పూర్తిగా తగ్గించాలని కోరారు. అదేవిధంగా పుట్టపర్తి నియోజకవర్గంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలో ఖాళీ ప్రాంతాల్లో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందిస్తామని పేర్కొన్నారు. చెట్లు నాటడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఒక చెట్టు లక్ష కేజీల ఆక్సిజన్ ను ఉత్పత్తి చేస్తుందని ఉదాహరణగా ప్రజలకు వెల్లడించారు. ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించి మొక్కలు పెంపకాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సతీష్ కుమార్ యాదవ్ జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ తదితరులు ప్రసంగించారు. స్వచ్ఛ ఆంధ్ర జిల్లా స్థాయి అవార్డు కార్యక్రమంలో కదిరి మున్సిపాలిటీ, చిలుమత్తూరు పంచాయతీ కార్యాలయం తోపాటు పలువురికి అవార్డులను మరియు ప్రశంస పత్రాలను అందజేశారు.

# జీఎస్టీ తగ్గింపును రైతులందరూ వినియోగించుకోవాలి

**జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ - సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా ట్రాక్టర్ ర్యాలీ**








**అన్నమయ్య బ్యూరో, సూర్యవాస్తవం, అక్టోబర్ 6:** ట్రాక్టర్లు, వ్యవసాయ మరియు అనుబంధ రంగాల పనిముట్లపై జిఎస్టి తగ్గింపును రైతులందరూ వినియోగించుకోవాలని, అన్ని వర్గాల ప్రజలకు జీఎస్టీ 2.0 ద్వారా చేకూరే లబ్ధిపై అవగాహన కల్పించేందుకే సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం కోల్పోయే 8 వేల కోట్ల రూపాయలు ప్రజలకు ఆదా అవుతుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం రాయచోటిలోని మార్కెట్ యార్డులో.. వ్యవసాయం, ఉద్యానవనం, పశు సంవర్ధకం రంగాలకు సంబంధించిన ట్రాక్టర్లు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు, బయో పెస్టిసైడ్స్, ఫర్టిలైజర్లు, తదితర వస్తువులపై జిఎస్టి 2.0 అమలు అనంతరం రైతులకు చేకూరే లబ్ధిపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ట్రాక్టర్ ర్యాలీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ.. జిఎస్టి 2.0 ద్వారా అన్ని వర్గాల ప్రజలకు చేకూరే లబ్ధిపై అవగాహన కల్పించేందుకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లుగా పేర్కొన్నారు. ఒక దేశం ఒక పన్ను అనే సిద్ధాంతంతో రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో 2017లో జీఎస్టీని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన తరువాత అతిపెద్ద ఆర్థిక సంస్కరణ జీఎస్టీ 2.0 అని, దీని ద్వారా 99% వస్తువులకు ధరలు తగ్గుతాయని పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రజలందరికీ లబ్ధి చేకూరుతుందన్నారు. గతంలో 18 లేదా 12 శాతం జీఎస్టీ ఉన్న వస్తువులకు 5 శాతం లేదా 0 శాతం జీఎస్టీ అమలవుతుందన్నారు. తగ్గిన జీఎస్టీ రేట్ల ద్వారా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంవత్సరానికి 8000 కోట్ల రూపాయలు ఆదాయం తగ్గుతుందని అయితే ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ సంస్కరణకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కోల్పోతున్న ఈ ఆదాయం ప్రజల చేతుల్లో మిగిలి వారందరికీ లబ్ధి చేకూరనుందని అన్నారు.

ప్రజలకు చేకూరే లబ్ధిపై అవగా హన కల్పించేందుకు నెలరోజులపాటు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపడు తోందని పేర్కొన్నారు. ఒక్కో వారం ఒక్కో ఇతివృత్తంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని ఈ వారం వ్యవసాయ పరికరాలు ఉద్యాన పంటలకు ఉపయోగించుకునే పరికరాలు, ట్రాక్టర్లు, వంటి వస్తువులపై రైతులకు ఏ విధంగా లబ్ధి చేకూరుతుందో తెలియజేయడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. మూడో వారంలో మానవ వనరులకు జీఎస్టీ 2.0 ఏ విధంగా ఉపయోగపడుతుంది నాలుగో వారంలో పర్యాటకం వంటివాటిపై ఖర్చు పెట్టే వారికి ఏ విధంగా లభించేకోరుతుందో తెలియజేయడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా ఇంటింటికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయన్నారు. వ్యాపారస్తులు నూతన రేట్లకే వస్తువులు మరియు సేవలు అమ్మాలని పాత రేట్లతో అమ్మితే వినియోగదారులు 1915 కు ఫోన్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చన్నారు. జీఎస్టీ 2.0 ప్రజలందరూ తెలుసుకొని వారికుటుంబ సభ్యులకు మరియు ఇతరులకు దీనిపై అవగాహన కల్పించాలని సూచించారు. జీఎస్టీ తగ్గింపు పై క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే పాత రేట్లు కొత్త రేట్లు తెలుసుకోవచ్చని ఈ అంశంపై ఒక వెబ్సైట్ కూడా ఉందని దానిద్వారా కూడా జిఎస్టి వల్ల చేకూరి లబ్ధి గురించి తెలుసుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, ప్రధాన మంత్రివర్యులు నరేంద్రమోడీ ఆధ్వర్యంలో నడపబడుతున్న రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం కోసం జీఎస్టీ రేట్లు తగ్గించిందని తగ్గిన జిఎస్టి రేట్లను ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈరోజు వ్యవసాయంపై ఆధారపడిన రైతులందరికీ జీఎస్టీ తగ్గింపు వల్ల కలిగే లాభంపై అవగాహన కల్పించేందుకు ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించబడుతోందని రైతులందరూ జిఎస్టి తగ్గింపును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివ నారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, రైతులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కారు ఢీకొని రైతు మృతి: ఇద్దరికి తీవ్ర గాయాలు

**మదనపల్లె, సూర్య వాస్తవం, అక్టోబర్ 6:** కురబలకోట మండలంలోని దొమ్మన్నబావి సర్కిల్‌లో సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఓ రైతు అక్కడి కక్కడే మృతి చెందగా.. మరో ఇద్దరికి తీవ్రగాయాలయినట్లు ముదివేడు ఎస్సై దిలీప్ కుమార్ తెలిపారు. ఆ వివరాలు.. కురబలకోట మండలంలోని తూగువారిపల్లికి చెందిన రైతు రఘునాథరెడ్డి (54) తన కుటుంబ సభ్యులు మరో ఇద్దరితో కలిసి బైకులో స్థానికంగా ఉన్న సచివాలయానికి వేలిముద్ర వేయాలని వస్తుండగా, దమ్మన్న బావి సర్కిల్ వద్ద కారు వేగంగా వచ్చి రైతు ప్రయాణిస్తున్న బైకును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రైతు అక్కడికక్కడే దుర్మరణం చెందగా, తీవ్రంగా గాయపడిన మరో ఇద్దరిని చికిత్స కోసం వెంటనే మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై దిలీప్ కుమార్ తెలిపారు.





# క్రిస్మస్ కానుకగా 'ఛాంపియన్' రిలీజ్



హీరో రోషన్ తన లేటెస్ట్ ఫిల్మ్ 'ఛాంపియన్'తో అలరించబోతున్నారు. జాతీయ అవార్డు గ్రహీత ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తున్నారు. ఈ పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామాను జీ స్టూడియోస్ సమర్పణలో స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ''ఛాంపియన్' ఫస్ట్‌లుక్, ఆసక్తికరమైన టీజర్ గ్లింప్స్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ప్రస్తుతం చిత్రీకరణ శరవేగంగా సాగుతుండగా, పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా వేగంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో మేకర్స్ సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా గ్రాండ్ రిలీజ్ కానుంది. పండుగ సీజన్, న్యూ ఇయర్ హాలిడేస్‌లో వస్తున్న ఈ చిత్రానికి బాక్సాఫీస్ బిగ్ బూస్ట్ ఇవ్వనుంది. రిలీజ్ పోస్టర్‌లో రోషన్ లాంగ్ డార్క్ ఓవర్‌కోట్, బెల్టెడ్ వెయిస్ట్‌తో క్లాసీ లుక్‌లో ఎయిర్‌క్రాఫ్ట్ నుంచి బయటకు అడుగుపెడుతూ హీరోయిక్ ఎంట్రీ ఇవ్వడం అందరిలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ సినిమాలో రోషన్ ఇప్పటివరకు చేయని విభిన్న పాత్రలో కనిపించబోతున్నారు. పాత్రకు సరిపోయేలా ఆయన ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కూడా అయ్యారు' అని చిత్ర బృందం తెలిపింది. 'ఇదొక పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా. ఇందులోని ప్రతి పాత్ర ప్రేక్షకులను సర్‌ప్రైజ్ చేస్తుంది. ముఖ్యంగా హీరో రోషన్ పాత్ర చాలా వినూత్నంగా ఉంటుంది. ఇలాంటి పాత్రను ఆయన పోషించడం ఇదే తొలిసారి. ఈ పాత్రలో ఆయన నటించిన తీరుకు సర్వత్రా ప్రశంసలు లభిస్తాయనే నమ్మకం ఉంది. దర్శకుడు ప్రదీప్ అద్వైత్వం సినిమాని అద్భుతంగా తెరకెక్కిస్తున్నారు. క్రిస్మస్ కానుకగా ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం' అని మేకర్స్ పేర్కొన్నారు. రోషన్, అనశ్వర రాజన్ జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి దర్శకత్వం: ప్రదీప్ అద్వైతం, డీఓపీ : ఆర్ మదీ, సంగీతం: మిక్కీ జె మేయర్, ఆర్ట్ డైరెక్టర్: తోట తరణి.

# పక్కా యాక్షన్ ఎంటర్‌టైనర్



హీరో నాగ శౌర్య నటిస్తున్న నయా సినిమా 'బ్యాడ్ బారు కార్తీక్'. పవర్ ఫుల్ పాత్రలో ప్రేక్షకులను థ్రిల్ చేయడానికి ఆయన సిద్ధంగా ఉన్నారు. ఆయన బర్త్ డే సందర్భంగా విడుదలైన అద్భుతమైన ఫస్ట్ లుక్ పోస్టర్‌తో స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేశారు. నూతన దర్శకుడు రామ్ దేసినా (రమేష్) దర్శకత్వంలో శ్రీ వైష్ణవి ఫిల్మ్స్ బ్యానర్‌పై శ్రీనివాసరావు చింతలపూడి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

ఇప్పటివరకు విడుదలైన పాటలు సూపర్ హిట్ అయ్యాయి. అందరూ ఎంతగానో ఎదురు చూస్తున్న టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. టీజర్ నాగ శౌర్యను రగ్గడ్, ఇంటెన్స్ స్టైలిష్ న్యూ అవతార్‌లో ప్రజెంట్ చేసింది. యాక్షన్ సన్నివేశాలు, హై-ఆక్టేన్ మూమెంట్స్‌తో మాస్ పాత్రలో పరిచయం చేసింది. ఈ టీజర్‌లో శౌర్యతో పాటు విధి, సముద్రఖని, నరేష్ వికె, సాయికుమార్, మైమ్ గోపి, శ్రీదేవి విజరు కుమార్, వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ కీలక పాత్రల్లో కనిపించారు. ఈ చిత్రంలో ఇంటెన్స్ డ్రామా, హ్యూమరస్ కామెడీ కలగలిసి ఉన్నాయి. నాగ శౌర్య స్క్రీన్ ప్రెజెన్స్, షార్ప్ డైలాగ్ డెలివరీ, కమాండింగ్ బాడీ లాంగ్వేజ్ అదిరిపోయింది. వెన్నెల కిషోర్ క్యారెక్టర్ మంచి హ్యూమర్‌ని అందించింది. దర్శకుడు రామ్ దేసినా అద్భుతమైన కమర్షియల్ ఎంటర్‌టైనర్‌ను అందించారు. రసూల్ ఎల్లోర్ డైనమిక్ సినిమాటోగ్రఫీ బ్రిలియంట్‌గా ఉంది. హారిస్ జయరాజ్ ఎనర్జిటిక్ మ్యూజిక్ ఎమోషన్‌ని మరింత ఎలివేట్ చేసింది. శ్రీ వైష్ణవి ఫిల్మ్స్ ప్రొడక్షన్ వాల్యూస్ అద్భుతంగా ఉన్నాయి. ఈ సినిమా త్వరలోనే బిగ్ స్క్రీన్స్‌లోకి రానుంది అని చిత్ర యూనిట్ తెలిపింది. పృథ్వీ, అజరు, ప్రియ, నెల్లూరు సుదర్శన్, కృష్ణుడు, చమక్ చంద్ర, శివన్నారాయణ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: రామ్ దేశిన (రమేష్), నిర్మాత: శ్రీనివాసరావు చింతలపూడి, డీఓపీ : రసూల్ ఎల్లోర్, సంగీతం: హారిస్ జైరాజ్, ఆర్ట్: రామాంజనేయులు, ఎడిటర్: కోటగిరి వెంకటేశ్వరరావు, ఫైట్స్- సుప్రీమ్ సుందర్, పృధ్వి, కొరియోగ్రాఫర్స్: రాజు సుందరం, శోబి మాస్టర్, విజరు పొలంకి, శిరీష్, సాహిత్యం: చంద్రబోస్, రామజోగయ్య శాస్త్రి, కాసర్ల శ్యామ్, కృష్ణకాంత్, ఎక్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: శంకర్.



# 'రాజా సాబ్' ట్రైలర్‌కి సూపర్ రెస్పాన్స్

అగ్ర కథానాయకుడు ప్రభాస్ నటిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'రాజా సాబ్'. రీసెంట్‌గా రిలీజైన ట్రైలర్ బ్లాక్‌బస్టర్ రెస్పాన్స్ తెచ్చుకుంటోంది. 'ఇప్పటికే ఈ సినిమా మీద హై రేంజ్‌లో ఎక్స్‌పెక్టేషన్స్ ఉండగా..ట్రైలర్ రిలీజ్ తర్వాత ఈ అంచనాలు మరింతగా పెరిగాయి. ట్రైలర్‌లో రెండు డిఫరెంట్ షేడ్స్‌లో ప్రభాస్ కనిపించిన తీరు రెబల్ స్టార్ ఫ్యాన్స్‌తో పాటు ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేసింది. టెర్రిఫిక్ రాజా సాబ్ క్యారెక్టర్‌తో పాటు వింటేజ్ లుక్‌లో ప్రభాస్ వెర్సటైల్‌గా కనిపించి ఆకట్టుకున్నారు. ఈ ట్రైలర్‌లో కనిపించిన వరల్డ్ క్లాస్ మేకింగ్ క్వాలిటీ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ప్రొడక్షన్ స్టాండర్డ్స్‌ను చూపించింది. ప్రభాస్‌తో వన్స్ ఇన్ ఎ లైఫ్ టైమ్ అనిపించే సినిమాను దర్శకుడు మారుతి రూపొందించినట్లు ఈ ట్రైలర్ ప్రూవ్ చేసింది. తనకు ఇష్టమైన రొమాంటిక్ హర్రర్ కామెడీ జోనర్‌లో తన ఫేవరేట్ హీరో ప్రభాస్‌ను మారుతి వెర్సటైల్‌గా చూపించారు. తమన్ బీజీఎంలోని వేరియేషన్స్ ట్రైలర్‌కు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచాయి. ముగ్గురు హీరోయిన్స్ మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ఈ సినిమాకు కావాల్సినంత గ్లామర్‌ను యాడ్ చేశారు. సంక్రాంతి సందడిని రెట్టింపు చేసేందుకు జనవరి 9న థియేటర్స్‌లోకి రానుంది' అని చిత్ర బృందం తెలిపింది.

## యూరప్‌లో 2 పాటలు

సంజరుదత్ కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం ముగింపు దశలో ఉంది. ఈ వారం నుంచి యూరప్‌లో కొత్త షెడ్యూల్‌ను మేకర్స్ ప్రారంభించ నున్నారు. ఈ షెడ్యూల్‌లో భాగంగా నాయకానాయికలపై రెండు పాటలను చిత్రీకరించనున్నారు. దీంతో చిత్ర నిర్మాణం పూర్తవుతుంది. ఇక మరోవైపు నిర్మాణాంతర పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. ప్రభాస్ గత సినిమాలకు పూర్తి భిన్నంగా ఈ సినిమా ప్రేక్షకులను అలరించనుంది. అలాగే ఇందులో సంజరు దత్ పాత్రతోపాటు 3 నాయికల పాత్రలు సైతం ప్రేక్షకులు ఊహించని రీతిలో ఉంటాయి. భారీ హంగులతో రొమాంటిక్ హర్రర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా సంక్రాంతి బరిలోకి రానుంది.



# భారత్ శుభారంభం

## ప్రపంచ జూనియర్ చాంపియన్‌షిప్స్



**గువహటి:** బిడబ్ల్యూఎఫ్ ప్రపంచ జూనియర్ మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్స్‌లో ఆతిథ్య భారత్ శుభారంభం చేసింది. సోమవారం గువహటిలోని నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఆరంభమైన మెగా ఈవెంట్‌లో భారత్ సహా అగ్ర జట్లు బోణీ కొట్టాయి. రెండో సీడ్ భారత్ గ్రూప్-హెచ్‌లో నేపాల్‌పై 45-18, 45-17తో అలవోక విజయం సాధించింది. ఇదే గ్రూప్‌లో హోరాహోరీగా సాగిన మ్యాచ్‌లో యుఏఈపై శ్రీలంక 30-45, 45-34, 45-44తో మెరుపు విజయం ఖాతాలో వేసుకుంది. 14 సార్లు చాంపియన్, అగ్రజట్టు చైనా వరుస సెట్లలో ఘనాపై అలవోక విజయం సాధించింది. గ్రూప్ దశలో మెరుగైన ప్రదర్శన కనబరిచిన జట్లు నాకౌట్ దశకు చేరుకుంటాయి. ప్రపంచ జూనియర్ చాంపియన్‌షిప్స్‌లో ఈ సారి సరికొత్త రూల్స్ అమలు చేశారు. సాధారణంగా పురుషుల, మహిళల సింగిల్స్, డబుల్స్‌తో పాటు మిక్స్‌డ్ డబుల్స్ మ్యాచులు టీమ్ ఈవెంట్‌లో ఉంటాయి. కానీ జూనియర్ చాంపియన్‌షిప్స్‌లో బిడబ్ల్యూఎఫ్ పూర్తిగా కొత్త ఫార్మాట్‌ను అమలు చేసింది. ప్రతి విభాగంలో 9 పాయింట్ల చొప్పున కేటాయిస్తూ.. తొలుత ఏ జట్టు 45 పాయింట్లు సాధిస్తుందో ఆ సెట్‌లో వారినే విజేతగా ప్రకటిస్తున్నారు. ప్రతి సెట్‌లో ఆటగాళ్లను మార్పు చేసుకునే వెసులుబాటు సైతం కల్పించటంతో భారత్ అందరినీ బరిలోకి దింపింది.

# ఫైనల్లో హుసాముద్దీన్

## బిఎఫ్ఐ కప్ 2025



**చెన్నై:** తెలంగాణ స్టార్ బాక్సర్ మహ్మద్ హుసాముద్దీన్ బిఎఫ్ఐ కప్ (బాక్సింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) ఫైనల్లోకి ప్రవేశించాడు. పురుషుల 60 కేజీల విభాగంలో సర్వీసెస్ తరఫున బరిలోకి దిగిన హుసాముద్దీన్ సోమవారం జరిగిన సెమీఫైనల్లో 5-0తో మితేశ్ దేశ్వాల్ (రైల్వేస్)పై ఘన విజయం సాధించాడు. మెన్స్ 55 కేజీల విభాగం సెమీస్‌లో స్టార్ బాక్సర్ అమిత్ పంగాల్ 1-4తో సహచర సర్వీసెస్ బాక్సర్ ఆశీష్ చేతిలో అనూహ్య ఓటమి చవిచూశాడు. మాజీ యూత్ చాంపియన్లు అంకుశిత, అరుంధతిలు పసిడి పంచ్ విసిరారు. మహిళల 65 కేజీల విభాగం ఫైనల్లో అంకుశిత బోరో 3-2తో పార్థవి (రాజస్తాన్)పై గెలుపొందగా.. అరుంధతి చౌదరి మహిళల 70 కేజీల విభాగం ఫైనల్లో 5-0తో స్నేహపై మెరుపు విజయం సాధించింది. ప్రపంచ చాంపియన్‌షిప్స్ కాంస్య పతక విజేత పర్వీన్ హుడా మహిళల 60 కేజీల విభాగం ఫైనల్లో ప్రియ (హర్యానా)పై 3-2తో గెలుపొంది స్వర్ణం సొంతం చేసుకుంది.

# ఎదురులేని ముంబయి

## కాలికట్ హీరోస్‌పై ఘన విజయం

**హైదరాబాద్:** ప్రైమ్ వాలీబాల్ లీగ్ (పీవీఎల్) నాల్గో సీజన్‌లో ముంబయి మీటియర్స్ వరుసగా రెండో విజయం సాధించింది. సోమవారం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన లీగ్ మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ కాలికట్ హీరోస్‌పై 3-0తో ముంబయి మీటియర్స్ గెలుపొందింది. 15-9, 15-8, 15-12తో వరుస సెట్లలో అలవోక విజయాలు సాధించిన ముంబయి..బలమైన సర్వ్‌లు, కండ్లుచెదిరే స్పైక్‌లతో చెలరేగింది. ముంబయి మీటియర్స్ దూకుడు ముందు కాలికట్ హీరోస్ తేలిపోయింది. తొలి రెండు సెట్లలో తేలిపోయిన కాలికట్.. మూడో సెట్లో పోటీనిచ్చే ప్రయత్నం చేసినా ఫలితం దక్కలేదు. ఈ సీజన్‌లో కాలికట్ హీరోస్‌కు ఇది వరుసగా రెండో పరాజయం.



# ఇరానీ విజేత విదర్భ

## - 93 పరుగుల తేడాతో ఘన విజయం


**నాగ్‌పూర్ (మహారాష్ట్ర):** దేశవాళీ క్రికెట్ సర్క్యూట్‌లో తనదైన సత్తా చాటుతున్న విదర్భ ముచ్చటగా మూడోసారి ఇరానీ కప్ విజేతగా నిలిచింది. నాగ్‌పూర్‌లో జరిగిన ఇరానీ కప్‌లో రెస్టాఫ్ ఇండియాపై 93 పరుగుల తేడాతో విదర్భ ఘన విజయం సాధించింది. 361 పరుగుల ఛేదనలో రెస్టాఫ్ ఇండియా 73.5 ఓవర్లలో 267 పరుగులకు ఆలౌటైంది. యశ్ ధుల్ (92, 117 బంతుల్లో 8 ఫోర్లు, 1 సిక్స్), మానవ్ సుథర్ (56 నాటౌట్, 113 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్), ఇషాన్ కిషన్ (35, 65 బంతుల్లో 3 ఫోర్లు) పోరాడినా.. ఇతర బ్యాటర్లు తేలిపోయారు. విదర్భ పేసర్ హర్ష్ దూబె (4/73), ఆదిత్య ఠాకరే (2/27), యశ్ ఠాకూర్ (2/47) వికెట్ల వేటలో రాణించారు. విదర్భ తొలి ఇన్నింగ్స్‌లో 342/10 పరుగులు చేయగా.. రెస్టాఫ్ ఇండియా తొలి ఇన్నింగ్స్‌లో 214/10 పరుగులు చేసింది. విదర్భ రెండో ఇన్నింగ్స్‌లో 232 పరుగులు చేసింది. సెంచరీతో చెలరేగిన విదర్భ బ్యాటర్ అథర్వ తైడె 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.







# రసాయనం... హానికరం!




## విషపూరితమవుతున్న మధుర ఫలాలు - పచ్చని ఫలాల్లో కార్బైడ్ మంట

## కార్బైడ్‌తో పండించిన ఫలాలు దీర్ఘకాలిక అనారోగ్యం, ఆరోగ్యంపై ప్రభావాలు - పట్టించుకోని అధికారులు

**అనంతపురం క్రైం, సూర్యవాస్తవం, అక్టోబర్ 6:** మన రోజువారీ జీవితంలో పండ్లు ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమైనవి. ఇవి సహజంగా కాకుండా, రసాయనాలతో వేగంగా పండించినప్పుడు, మన ఆరోగ్యానికి శత్రువులుగా మారుతాయి. అందులో ముఖ్యంగా కాల్షియం కార్బైడ్ ఒకటి. భారతదేశంలో కృత్రిమంగా పండించే పండ్ల ప్రమాద స్థాయిలో విషక్కకుతున్నాయి. పండ్లు ప్రకృతి ప్రసాదించిన బహుమతి పోషకమైన అలాగే తేలికగా జీర్ణం అయి , రిఫ్రెష్ చేసేవి. ఒకప్పుడు రైతు వ్యాపారస్తులు సహజంగా పండించే పండ్లు అమ్మేవారు. ఇప్పుడు వ్యాపార దృక్పథం మారింది ఎవరేమైతే మాకేమి మా సరకు అమ్ముడు పోవాలి. పండ్ల తోటల్లో డ్రమ్ముల కొద్దీ కార్బైడ్ లేదా పౌడర్లు ఉంటున్నాయి. రోజు వేల టన్నుల కొద్దీ పండ్లు కార్బైడ్ లో లేదా మగాడనికి వాడే రసాయనాలలో అద్ది మార్కెట్ కు తరలిస్తున్న పట్టించుకునే వాడు లేడు. ఇప్పుడు ప్రజారోగ్యం పట్ల పెరుగుతున్న ఆందోళనగా మారింది. మార్కెట్లలో, పండ్ల రూపాన్ని మెరుగుపరచడానికి, త్వరగా పండించడానికి రసాయన చికిత్సలకు గురవుతున్నారు , ఈ పద్ధతి వినియోగదారులకు తీవ్రమైన ప్రమాదాలను కలిగిస్తుంది. ఈ పద్ధతులు భారతీయ చట్టం ప్రకారం నిషేధించబడినప్పటికీ, కాల్షియం కార్బైడ్‌ని ఉపయోగించి కృత్రిమంగా పండించడం సాధారణమైంది. పండించడం అనేది పండ్లను తినదగినదిగా, రుచికరంగా, రుచి మరియు పోషకాలతో సమృద్ధిగా చేసే సహజ శారీరక ప్రక్రియ. సహజంగా పండిన పండ్లు జీవరసాయన మార్పుల శ్రేణికి లోనవుతాయి - కణజాలాలను మృదువుగా చేయడం, రంగులో మార్పు, పులుపు తగ్గుదల, మంచి వాసన, తీపి అభివృద్ధి. ఈ ప్రక్రియ సహజ మొక్కల హార్మోన్ అయిన ఇథిలీన్ వాయువు ద్వారా నడపబడుతుంది. అయితే, ఈ ప్రక్రియను వేగవంతం చేయడానికి, మార్కెటింగ్ కోసం పండ్ల దృశ్య ఆకర్షణను మెరుగుపరచడానికి, వ్యాపారులు తరచుగా కృత్రిమంగా పండించే పద్ధతులను ఆశ్రయిస్తారు. కృత్రిమంగా పండించడంలో సాధారణంగా సహజ పండించే ప్రక్రియను అనుకరించడానికి ఎసిటిలీన్ లేదా ఇథిలీన్ వంటి హైడ్రోకార్బన్‌లను ఉపయోగించడం ఉంటుంది. ఇది పండ్లకు ఆకర్షణీయమైన రంగును ఇచ్చినప్పటికీ, వాటి అంతర్గత నాణ్యత, రుచిని దెబ్బతీస్తుంది. అత్యంత సాధారణమైన, ప్రమాదకరమైన పద్ధతి కాల్షియం కార్బైడ్ ను ఉపయోగించడం. పండ్ల మార్కెట్లలో "మసాలా" అని కూడా పిలువబడే చౌకైన పారిశ్రామిక రసాయనం. ఆహార కల్తీ నివారణ నియమాలు, 1955, ఆహార భద్రత మరియు ప్రమాణాలు నిబంధనలు, 2011 కింద నిషేధించబడినప్పటికీ, కాల్షియం కార్బైడ్ దాని సులభమైన లభ్యత, తక్కువ ధర కారణంగా విస్తృతంగా ఉపయోగించబడుతోంది. ప్రతి మార్కెట్ యార్డ్ మొదలుకొని సాధారణ తోపుడు బండి వర్తకుడి దగ్గర లభిస్తున్నాయి. కాల్షియం కార్బైడ్ నీటితో చర్య జరిపినప్పుడు, అది ఎసిటిలీన్ వాయువును ఉత్పత్తి చేస్తుంది, ఇది ఇథిలీన్‌కు అనలాగ్‌గా పనిచేస్తుంది, ఇది

> పండ్లను పండించడానికి కాల్షియం కార్బైడ్ వాడకంపై నిషేధం ఉంది. అయినప్పటికీ దీనిని ఉపయోగిస్తున్నారు. పండ్ల నిర్వాహకులు కాల్షియం కార్బైడ్‌ను ఉపయోగించ వద్దని హెచ్చరించారు.ఈ చట్టవిరుద్ధమైన రసాయనాన్ని వాడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఆహార భద్రతా విభాగాలను ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ ఆదేశించింది. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఉన్నా.. సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు

అకాల పక్వానికి కారణమవుతుంది. అయితే, ఎసిటిలీన్ చాలా తక్కువ ప్రభావవంతంగా ఉంటుంది మరియు చాలా ప్రమాదకరమైనది. ఈ ప్రయోజనం కోసం ఉపయోగించే కాల్షియం కార్బైడ్ తరచుగా ఆర్సెనిక్, ఫాస్పరస్ హైడ్రైడ్ యొక్క జాడలను కలిగి ఉంటుంది, రెండూ అత్యంత విషపూరిత పదార్థాలు. ఈ రసాయనం క్యాన్సర్ కారక లక్షణాలను కలిగి ఉంటుంది. కాల్షియం కార్బైడ్‌తో పండిన పండ్లు బాహ్యంగా ఆకర్షణీయంగా కనిపించవచ్చు కానీ రుచి ఆకృతిలో తక్కువగా ఉంటాయి. అవి అతిగా మృదువుగా మారతాయి, లోపల అసమానంగా పండుతాయి, నిల్వ కాలం గణనీయంగా తగ్గుతుంది. వినియోగదారులు తరచుగా ఏకరీతి రంగు ద్వారా మోసపోతారు, పండ్ల లోపలి భాగం పచ్చిగా లేదా పండని విధంగా ఉండవచ్చు. మామిడి, అరటిపండ్లు, బొప్పాయి, సపోటా, ఖర్జూరం, టమోటాలు ఎక్కువగా ప్రభావితమయ్యే పండ్లలో ఉన్నాయి. కార్బైడ్-పండిన పండ్లను తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రభావాలు తీవ్రంగా ఉంటాయి. ఆర్సెనిక్, ఫాస్పరస్ హైడ్రైడ్‌కు గురికావడం వల్ల వాంతులు, విరేచనాలు, ఛాతీ నొప్పి, కడుపులో మంట, కళ్ళు చర్మంలో చికాకు శ్వాసకోశ ఇబ్బంది కూడా వస్తాయి. తరచుగా తినడం వల్ల తలనొప్పి, తలతిరగడం, గందరగోళం తీవ్రమైన సందర్భాల్లో మెదడు వాపు (సెరిబ్రల్ ఎడెమా) వంటి తీవ్రమైన నాడీ సంబంధిత ప్రభావాలకు దారితీస్తుంది. ఈ రసాయనం కడుపు, ప్రేగుల శ్లేష్మ పొరను కూడా క్షీణింపజేస్తుంది, ఇది జీర్ణ రుగ్మతలు మరియు దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. భయంకరమైన ప్రమాదాలను గుర్తించి, ఆహార భద్రత మరియు ప్రమాణాల చట్టం, 2006 పండ్లను పండించడానికి కార్బైడ్ వాయువును ఉపయోగించడాన్ని నిషేదించింది . ఆహార భద్రత ప్రమాణాల నిబంధనలలోని సెక్షన్ 2.3.5 ప్రకారం ఎసిటిలీన్ వాయువును ఉపయోగించి కృత్రిమంగా పండించిన ఏదైనా పండ్ల అమ్మకం లేదా బహిర్గతం చేయడం స్పష్టంగా నిషేధించబడింది. ఉల్లంఘించిన వారికి చట్టంలోని సెక్షన్ 50 కింద 5 లక్షల వరకు జరిమానాలు, సెక్షన్ 59 కింద తీవ్రమైన కేసులలో జీవితాంతం జైలు శిక్ష విధించబడుతుంది. ముప్పును అరికట్టడంలో వినియోగదారులు కూడా కీలక పాత్ర పోషించాలి. పండ్లను తినే ముందు నీటిలో బాగా కడగడం, సాధ్యమైన చోట వాటిని తొక్క చర్మం నుండి నేరుగా తినకుండా ఉండటం, ముఖ్యంగా మామిడి మరియు ఆపిల్ విషయంలో. అవగాహన కీలకం - వినియోగదారులు అనుమానాస్పద కేసులు లేదా అసురక్షిత ఆహార పద్ధతులను వారి సంబంధిత రాష్ట్రాల ఆహార భద్రతా కమిషనర్‌కు నివేదించవచ్చు. స్టాల్‌పై ప్రకాశవంతమైన, నిగనిగలాడే పండ్లు ఉత్సాహంగా అనిపించవచ్చు, కానీ అది దాగి ఉన్న ప్రమాదం కనిపించదు. కాల్షియం కార్బైడ్‌తో కృత్రిమంగా పండించడం అనేది అనైతిక వాణిజ్య పద్ధతి మాత్రమే కాదు - ఇది ప్రజారోగ్యానికి ముప్పు కలిగించే నెమ్మదిగా విషపూరితం చేస్తుంది. సురక్షితంగా, సహజంగా పండిన పండ్లను నిర్ధారించుకోవడానికి అధికారులు, వ్యాపారులు మరియు వినియోగదారుల నుండి సమిష్టి అప్రమత్తత అవసరమని డా. ముచ్చుకోట సురేష్ బాబు తెలిపారు

## అంతర్రాష్ట్ర బైకుల దొంగ అరెస్ట్



**మదనపల్లె, సూర్య వాస్తవం, అక్టోబర్ 6:** అంతర్రాష్ట్ర బైకుల దొంగను సోమవారం బసినికొండలో అరెస్టు చేసినట్లు మదనపల్లె డిఎస్పీ మహీంద్ర, సీఐ కల వెంకట రమణ తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు.. చిత్తూరు జిల్లా, పుంగనూరు మండలం, చంద్రమాకుల పల్లెకు చెందిన పులి వెంకటరెడ్డి (33) గత రెండేళ్లగా మదనపల్లెతో పాటు కోలార్, తిరుపతి ప్రాంతాల్లో బైక్ లు దొంగలించాడన్నారు. వీటిలో 25 ట్రేస్ కాగా ఇంకా 20 బైక్ ల వివరాలు తెలియాల్చి ఉందన్నారు. పొరుగు రాష్ట్రంలో చోరీ చేసిన వాటిని విక్రయించే వాడు. అక్కడ చోరీ చేసిన బైక్ లు ఇక్కడ అమ్ముతూ ఉండగా దొంగను మదనపల్లె తాలూకా పోలీసులు సోమవారం స్థానిక బసిని కొండలో పట్టుకుని అరెస్టు చేశారు. నిందితుడి వద్ద 13 లక్షల 50 వేల విలువచేసే 25 బైకులను సీజ్ చేసినట్లు డీఎస్పీ సిఐలు తెలిపారు.




## వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు

- జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ
- పీజీఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి 375 అర్జీల స్వీకరణ



**అనంతపురం కలెక్టరేట్, సూర్య వాస్తవం, అక్టోబర్ 6:** ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమానికి వచ్చిన వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని జిల్లా జాయింట్ శివ్ నారాయన్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని రెవెన్యూ సమావేశ భవన్ లోనిర్వహించిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలోవివిధసమస్యలపై ప్రజలు అందజేసిన 375 అర్జీలను జిల్లా జాయింట్ స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ మలోలా డిప్యూటీ కలెక్టర్లు రామకృష్ణారెడ్డి ,ఆనంద్, తిప్పే నాయక్, శ్రీనివాసులు, మల్లికార్జున, వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సంధర్భంగా జిల్లాజాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)లో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాల పరిమితులో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జీదారులు సంతృప్తి చెందేలా వేగంగా పరిష్కరించినప్పుడే అధికారులపైవిశ్వాసం కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## కనిమిరెడ్డి కుటుంబీకులకు పరామర్శ

### నల్లచెరువులో అంత్యక్రియలకు మాజీ మంత్రి పల్లె కుటుంబ సభ్యుల హాజరు

**పుట్టపర్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 6:** మాజీ విఆర్వో కనిమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి భౌతికయానికి పూలమాల వేసిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,పల్లె కృష్ణ కిషోర్ రెడ్డి,పల్లె రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఘన నివాళులు అర్పించారు,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి స్వయాన బావ మాజీ వీఆర్వో రాజశేఖర్‌రెడ్డి ఆదివారం మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న పల్లె కుటుంబ సభ్యులు అనంతపురం నుంచి నల్లచెరువులో జరిగే అంత్యక్రియలకు పల్లె కుటుంబ సభ్యులు సోమవారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తోపాటు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధుర రెడ్డి, పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి, డిగ్రీ కళాశాలల గెజిటెడ్ విశ్రాంత ప్రధానో పాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె చంద్రశేఖర్ రెడ్డి,రిటైర్డ్ ఆర్ ఐ ఓ పల్లె రామకృష్ణా రెడ్డి మరియు పల్లె కుటుంబ సభ్యులు,బంధువులు బ్రహ్మానందరెడ్డి, శరత్ చంద్రారెడ్డి ఆర్డిటి ఎకాలజీ డైరెక్టర్ మల్లారెడ్డి హాజరయ్యారు. పల్లె రఘునాథ్ రెడ్డి పల్లె చంద్రశేఖర్ రెడ్డి ,పల్లె రామకృష్ణారెడ్డికి మృతుడు భార్య పద్మావతి స్వయాన చెల్లెలు.మాజీ విఆర్వో కనిమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి స్వయాన బావ కావడంతో పల్లె కుటుంబ సభ్యులు నల్లచెరువు లో నివాసం ఉన్న బావ రాజశేఖర్ రెడ్డి అంత్యక్రియలకు విచ్చేశారు. ముందుగా మృతి చెందిన రాజశేఖర్ రెడ్డి భౌతికాయానికి పల్లె కుటుంబ సభ్యులు పూలమాలవేసి నివాళులర్పించారు. వీఆర్వో రాజశేఖర్ రెడ్డి మృతితో తీవ్ర విషాదంలో ఉన్న కనిమిరెడ్డి కుటుంబ సభ్యులు పద్మావతి, ప్రకాష్ రెడ్డి కుమార్తె హైమావతి,అల్లుడు బ్రహ్మానంద రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు ,సర్పంచులు ,మాజీ ప్రజా ప్రతినిధులు,కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పల్లె అభిమానులు, బంధువులు ,మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (ASSOCIATE EDITOR -N.ARIF ALI )